SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

అత్యున్నత పరిమళముగలది
అంబికా దర్బార్ బత్తి
AMBICA DURBAR BATTI
తయారు చేయువారు
అంబికా కెమికల్ వర్కుస్
ఏలూరు, ఆంధ్రప్రదేశ్

ఆంధ్రపత్రిక

Regd H. No 506 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 56. సంచిక 103

విజయవాడ, శనివారం 13 - 9 - 1969 THE ANDHRA PATRIKA ఉదయం ** 6 పుటలు : 12 పైసలు

యూనికెమ్
ఫార్మ్యూటికల్స్‌లో
నమ్మకమైన పేరు
నాణ్యత నమ్మకం | పరిశోధన పురోగమనం | పొదుపు సేవ
యూనికెమ్ లేబొరేటరీస్ లి.
బొంబాయి-60 మాటియాబాద్.
3 brothers

చైనా, రష్యాల మధ్య యుద్ధం నివారణకు తుదియత్నం కావచ్చు

చౌ ఎన్-లై, కోసిగిన్‌ల అకస్మిక సమావేశం పై పరిశీలకుల వ్యాఖ్య

సరిహద్దు వివాదం పై శాంతియుత పరిష్కారానికి నాంది కాగలదని అమెరికా వ్యాఖ్య

మాస్కో, సెప్టెంబరు 12 · రష్యా-చైనాల మధ్య పెద్దయెత్తున యుద్ధం జరుగకుండా నివారించేందుకు ఆఖరి ప్రయత్నంగా సోవియెట్ ప్రధాని అలెక్సి కోసిగిన్, చైనా ప్రధాని చౌఎన్-లైల మధ్య నిన్న పెకింగ్‌లో సమావేశం జరిగినట్లు ఇక్కడి అనేకమంది రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు

మాస్కో నుండి పెకింగ్ వెళ్లి, చౌఎన్—లైను కలుసుకున్నారన్న వార్త తెలియగానే నిన్నరాత్రి ఇక్కడి రాజకీయ పరిశీలకులు పై విధంగా వ్యాఖ్యానించారు.

రష్యాపై యుద్ధం చేస్తానని చైనా బెదరిస్తున్నదని నిన్నగాక మొన్నవే రష్యన్లు పెకింగ్‌ను హెచ్చరించారు.

పెకింగ్ సమావేశం గురించి చైనీయులు ఏదైనా ప్రకటన చేయడానికిముందు ఈ సమావేశం ప్రాధాన్యత గురించి ఖచ్చితంగా ఎలాంటి అంచనా వేయడానికి పరిశీలకులు వెనకాడుతున్నారు.

రష్యా, చైనాలమధ్య బద్ధవైరం విరుడివి దృష్ట్యాను, ముఖ్యంగా ఈ యేడాదిలో సరిహద్దులలో పెద్దయెత్తున సాయుధ పోరాటాలు రెండుపార్శ్వ జరిగినదృష్ట్యాను కోసిగిన్, చౌఎన్—లైలమధ్య లంచమ్రాయెత్తి నదిగాక విస్తృత ప్రాతిపదికపైన చర్చలు జరిగివుంటాయని పరిశీలకులు నమ్మలేకపోతున్నారు.

మాస్కోకు — టుంగ్‌సు, పెకింగ్‌లోని ఆయన అనుచర నాయకత్వాన్ని సోవియట్ యూనియన్ తీవ్రపదబాలంతో దుయ్యబడుతున్నది.

వృద్ధుడైన మావో బతికి వున్నంతకాలం రష్యా—చైనాల మధ్య సంబంధాలు మెరుగు పడటం అసాధ్యమని కూడా భావించబడుతున్నది.

కాని ఇటీవలి కాలంలో ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంలోని పెక్కుమంది ప్రముఖ నాయకులు, ఎర్రాంపారు చైనాతో సంబంధాల పట్ల సడలింపుధోరణి ప్రదర్శించవలసిందిగా క్రెమ్లిన్‌పై తీవ్రమైన ఒత్తిడి తేవడం ప్రారంభించారు.

మావోకు విల్లయిడ శాంతినే కోరుకున్నదని తమ విమర్శకులకు తెలియజెప్పడానికి ఉద్దేశించి కోసిగిన్ ఆకస్మికంగా పెకింగ్‌కు వెళ్ళడం జరిగి వుంటుందని కూడా పరిశీలకులు భావిస్తున్నారు

చైనాతో సంబంధాలు మెరుగుపరుచుకోడానికి తాను ఎల్లపుడూ సిద్ధమేనని రష్యా తరచు చెబుతూ వస్తున్నది

పెకింగ్ నాయకులను విమర్శించే టపుడు రష్యన్లు తమ దృష్టిని చౌఎన్—లైపై అంతగా కేంద్రీకరించలేదు

చైనాలోని అణ్వస్త్ర స్థావరాలపై రష్యా దాడిచేస్తే, రాగల పరిణామాలు ముందుగానే తెలుసుకొనడానికి ప్రపంచ కమ్యూనిస్టుపార్టీల నాయకులతో రష్యన్లు ఇటీవల పరుసగా సంభాషణలు జరిపినట్లు వార్తలు వచ్చాయి.

ఈ వార్తలను అమెరికా కేంద్ర గూఢచారి సంస్థ (సి. ఐ ఎ) వెల్లడించింది. కాని వీటిపై ఏ పత్రికలు, పరిశీలకులు వ్యాఖ్యానించలేదు

1949 లో జోసెఫ్ స్టాలిన్ చైనాన్ని రష్యా, మంగోలియా స్థిర వికదళాలు కలసి ఆక్రమించిన దానిని ఎదురించే పట్టాన్ని, సోవియట్ పత్రిక ఇటీవల ప్రచురించింది. ఈ పటంలో పెకింగ్‌పైన సైన్యాలు పెడుతున్నట్లు బాణం గుర్తులు సూచింపబడినవి.

రష్యా తూర్పు సరిహద్దుల రక్షణకు స్టాలిన్ చైనాపై ఆనాడు జరిగిన దాడి రష్యన్లకు గుణపాఠం వంటిదని సోవియట్ సైన్యాల ప్రధానాధికారి మార్షల్ ఎస్. ఝారోవ్ ఈ మధ్యలో వ్రాసిన వ్యాసంలో పేర్కొన్నారు.

ప్రభుత్వ స్థాయిలోనైనా సంబంధాలను మెరుగుపరుచుకోవాలని రష్యా, చైనాలు విశ్వ

(మిగతా 6 వ పేజీలో)

17, 18 తేదీలలో కలెక్టర్ల సభ

కుఫాన్ ప్రాంతాల్లో సహాయ చర్యలపై పరిశీలన

హైదరాబాదు, సెప్టెంబరు 12 : ఈ నెల 17, 18 తేదీలలో ఇక్కడ జరిగే కలెక్టర్ల సమావేశంలో తుఫాన్‌కు గురియైన ప్రాంతాలలో జరుగుతున్న సహాయ చర్యలను సమీక్షించడం జరుగుతుందని నేడు శాసన సభలో రెవిన్యూ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి చెప్పారు

ఖమ్మంజిల్లాలోని మధిర, ఖమ్మం, ఎల్లందు తాలూకాలకు తగు సహాయాన్ని అందజేయ నేరవలంటూ శ్రీ జి. సత్యనారాయణరావు (కాం) ప్రతిపాదించిన సావధాన తీర్మానంపై శ్రీతిమ్మారెడ్డి ఒక ప్రకటన చేస్తూ, ఖమ్మం జిల్లాలో తుఫానువల్ల కలిగిన నష్టం రు 11 కోట్లు అన్నారు. 67 గురు మరణించారనీ, పది వేల పశువులు, ఇరవై వేల గొర్రెలు చని పోవడమో వరదలలో కొట్టుకు పోవడమో జరిగిందనీ 500కు పైగా నీటి వనరులు దెబ్బతిన్నాయనీ మంత్రి చెప్పారు.

బ్యాంకులజాతీయం తదుపరి చర్యలు

రెండువారాల్లో ఖరారు : కలకత్తాలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ప్రకటన

కలకత్తా, సెప్టెంబర్ 12

బ్యాంకుల జాతీయీకరణ దరిమిలా గైకొనవలసిన చర్యలు రెండు వారాలలో ఖరారు కాగలవని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడిక్కడ ప్రకటించారు.

బాంకుల జాతీయీకరణ ప్రయోజనాలు రైతులు, చిన్న వర్తకులు, అదితరులకు అందజేయడానికి ఈ చర్యలు ప్రయత్నిస్తాయని ఆమె తెలిపారు

కలకత్తాలో మూడు రోజుల పర్యటనను నేడిక్కడకు చేరిన వెంటనే రాజభవన్‌లో ప్రముఖ పౌరులు, మేధావులు వారుల ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ, పరిపాలనను సంబంధించిన వివిధ స్థాయిలలో ప్రజలు యిలోధిగంగా భాగం పంచుకోవాలని ఆమె కోరారు

బ్యాంకుల జాతీయీకరణ తదుపరి చర్యలను గురించి ప్రస్తావిస్తూ, ఈ పథకాలను రూపొందుతున్నవనీ, ఒకటి రెండు వారాల్లో ఖరారు కాగలవనీ ఆమె తెలిపారు.

బ్యాంకుల జాతీయీకరణ దరిమిలా దేశ మంతటా ఎంతో ఉత్సాహం పొడ్డ ప్రజలన్నారని ఎంతో ఆశాభావం చిగిర్చిందనీ ఆమె చెప్పారు. నిజానికి, పనుల వాటిలను పూర్తి కంగా ఆరాంభించే ప్రజాస్వామిక వ్యవస్థలం సంస్థాపకులు యిది చిన్న ప్రారంభం మాత్రమేనని ఆమె అన్నారు.

[illegible]

ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వ, ప్రజల మధ్య [illegible] తీసుకోవలసిన చర్యలు [illegible] సమీక్షించడం [illegible] చెప్పారు (యు ఎస్ ఐ)

బాంకుల అభివృద్ధికి [illegible] రూపొందించడం చేయవలసి వస్తుందని, అందుకు ప్రజలలో ఐక్యత అవసరమని ప్రధాని అన్నారు వ్యక్తిగత తత్వం బలీయంగా ఉన్న భారత్ వంటి దేశంలో సహకార్యం కావడం కష్టమని ఆమె అన్నారు.

కాని, దండయాత్రలు, దురాక్రమణ, ఆకలి వంటి విషమ పరిస్థితులు ఏర్పడినపుడు ఒకం దరూ సమన్వయమేయంకావలసి వస్తుందనీ, అలాగే నిజమేనని ఆమె చెప్పారు. దేశలక్ష్యమైన ప్రజాస్వామిక సమాజం స్థాపనకు ఆర్థిక, తదితర రంగాలలో అభివృద్ధికి అవ్వాల్సిన ముందుకు సాగవలసిందని ఆమె అభ్యర్థించారు.

దేశంలో జరుగుతున్న కృషిలో అనేకులు పాలు పుచ్చుకోవడం భావం ఎంతో ఆహ్వానార్హం కలిగేదుకుగాను, పేదలకు వర్గానికి, ప్రజలకు అధ్య 'నిరంతరమూ చర్చ సాగడం అవసరమని ఆమె నొక్కి చెప్పారు

మేధావులలో బాధ్యతా భావం ఏర్పడినందు కలిగించడం సాధ్యమని తాము ఆశిస్తున్నాం అని ఆమె చెప్పారు భవిష్యత్తులో [illegible] వారి బాధ్యతనీ, అందుబాటులో [illegible] చేసి, ఉపయోగానికి సక్రమ పంథా ఏదో తెలుగుగా [illegible] ప్రయత్నించి [illegible] అని ఆమె అన్నారు

గుడివాడ ఉపఎన్నిక : ముగ్గురు పోటీ

గుడివాడ, సెప్టెంబరు 12 [illegible] ఎన్నికకు గుడివాడ [illegible] ఉప ఎన్నిక [illegible] అక్టోబరు 5వ తేదీ [illegible] జరుగుతుంది (స్వ వి)

రష్యా అత్యవసర సర్వీసుల ఆర్డినెన్సు 20వ తేదీతో రద్దు

అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటన: ఆర్డినెన్స్ స్థానే బిలును తేదలచుకోలేదని వెల్లడి

హైదరాబాద్, సెప్టెంబరు 12: ఆంధ్రప్రదేశ్ అత్యవసర సర్వీసుల నిర్వహణ ఆర్డినెన్సు యీ నెల 20వ తేదీతో అమల్లో ఉంటుంది ఈ ఆర్డినెన్సు చెల్లేటట్లు చేయడానికి బిల్లును తీసుకుని రాదలచలేదని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు శాసన సభలో ప్రకటించారు.

తెలంగాణా ఎన్ జి వోల సమ్మె సందర్భంగా యీ ఆర్డినెన్సును గత మార్చిలో జారీ చేశారు.

ఆర్డినెన్సును నిరాకరించాలని కోరుతూ శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (ఇండి) ఒక తీర్మానాన్ని ప్రతిపాదించారుకాని ముఖ్యమంత్రి ప్రకటన దృష్ట్యా ఆయన తమ తీర్మానంపై పట్టుబట్టలేదు (యు ఎస్ ఐ)

పంచాయతీ ఎన్నికలు వాయిదా

బిల్లుకు అసెంబ్లీ ఆమోదం

హైదరాబాదు, సెప్టెంబరు 12 ఆంధ్రప్రదేశ్‌లో పంచాయితీ జిల్లా పరిషత్ ఎన్నికలను ఏడాది పాటు వాయిదా వేస్తూ లోగడ జారీ చేయబడిన ఆర్డినెన్సు స్థానే పంచాయితీ రాజ్ మంత్రి శ్రీ తోట రామస్వామి తీసుకువచ్చిన బిల్లును శాసన సభవారు ఇవ్వాళ ఆమోదించారు.

నగరపాలక సంఘం ఎన్నికలకు ఏడాదిపాటు వాయిదా వేస్తూ లోగడ జారీ అయిన ఆర్డినెన్సు స్థానే పురపాలక శాఖమంత్రి శ్రీ చెంచురామానాయుడు తెచ్చిన నగరపాలక సంఘ సవరణ బిల్లును కూడా సభవారు ఆమోదించారు

బిల్లులు నిరసనగా ఇండిపెండెంట్ సభ్యుడు బద్రీవిశాల్‌పిట్టి సభనుండి నిష్క్రమించారు.

ఉపాధ్యాయ మృతిపై దర్యాప్తు

హైకోర్టు జడ్జితో ఏకసభ్య సంఘం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12 · జనసంఘం నాయకుడు దీన్‌దయాల్ ఉపాధ్యాయ మరణించిన పరిస్థితులపై పూర్తి దర్యాప్తు జరపడానికి ఏకసభ్య సంఘాన్ని ఒక దానిని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిశ్చయించిందని దేశీయాంగ మంత్రి శ్రీ చవాన్ వెల్లడించారు.

బొంబాయి హైకోర్టు న్యాయమూర్తి శ్రీ వై బి చంద్రచేడ్ యీ సంఘంలో సభ్యులు

జనసంఘం పార్లమెంటు సభ్యుడు శ్రీ కన్వర్‌లాల్ గుప్తా నేడు శ్రీ చవాన్‌ను కలిసినపుడు, ఉపాధ్యాయ మరణంపై పూర్తి దర్యాప్తు జరపాలన్న తమ పార్టీ కోర్కెను మరల తెలియచేశారు.

ఈ నివారణ బహిరంగంగానే జరుగుతుందనీ, ఎవరైనా సరే సంఘం ముందు సాక్ష్యం ఇవ్వవచ్చునని శ్రీ చవాన్ చెప్పినట్లు శ్రీ గుప్తా తెలిపారు. ఈ సంఘం కూలంకషంగా దర్యాప్తు జరుపగలదని కూడా ఆయన చెప్పారు.

—ం—

శాసనసభలో సహకార పదు

ప్రతిపక్షాల ఎత్తుపఫలం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 12 రాష్ట్ర శాసనసభలో ఇవాళ సహకార శాఖ అంచనాల ఆర్థిక శాఖ మంత్రి శ్రీ కోట విజయ భాస్కరరెడ్డి ప్రతిపాదించగా, శాసన సభ్యుడైన ముఖ్యమంత్రి [illegible] ఉండి [illegible] మంత్రి [illegible] ప్రతిపాదించడ [illegible] ప్రతిపక్ష సభ్యులు [illegible] ఎత్తుపఫలం [illegible] ఆమోదించారు. ఇవాళ సహకార శాఖ [illegible]

EDUCATIONAL

Account Test (Andhra Pradesh) Special & Departmental Tests. Postal Tuition offered previous Years, Questions & Answers also Available. For free Prospectus Apply to the Account Test Institute, Egmore, Madras-8.

- టెండర్లు కావలెను

మా వారీ, స్టేషనరీ వగైరాలకు, మంచి లోక కమిషన్ పద్ధతిపై ఆర్డర్లు పొందుటకు టెండర్లు కావలెను. మా ఉచిత షరతులకు & షరతులకు వ్రాయండి

Sarita & Co., 108-C, Sitaram Padar Marg, Bombay-2.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

టెండరు నోటీసు నెం. 1/69

డిస్ట్రిక్టు ఫారెస్ట్ ఆఫీసరు, టేంబూ స్లీపర్స్ డివిజన్, నర్సీపట్నం, విశాఖపట్నం జిల్లా, ఆంధ్రప్రదేశ్‌వారికి యీ క్రింద వివరించిన ప్రకారము సుమారు నాలుగు సంవత్సరాల అక్టోబర్ 1969 నుండి 1973 వరకు టేంబూ స్లీపర్స్ సంపులు సప్లయి చేయుటకై సీల్డు టెండర్లు పాదా బాగిమముపై తేది 25 సెప్టెంబరు 1969 వ తేదీ అంతకుముందుగా వారికి చేరునట్లు పంపగోరుకుంటున్నవి. టెలిగ్రాము ఒకటికి రెట్లు కూపీయులు మరియు సైనలో తెలుపకలెము. ఈ సంపులు 12.70 సెం.మీ × 20.32 సెం.మీ. (5" × 8") పైభాగాన మరియు 150 గేజిలో వుంటూ, 0.423 సెం. మీ. (1/6") డయామీటరు ఉలో సుమారు 7.62 సెం. మీ (3") దూరంలో రెండు సంపరంధ్రములు ఆడుగు పైపున సుమారు 2.54 సెం. మీ (1") ఆడుగు భాగమునకు ఎగువనై పుగాను ప్రక్క పైపులకు 2.54 (1") దూరంగాను వుండేట్లుగా తొలవలెను. సంపుకై ఎట్టి వర్జిత ప్రతిపత్తులుగాని లేవు. టెండరు అంగీకరించి, ఖరారైనట్లు పంపబడిన ఒకనెలలోగా, సప్లయి పూర్తి చేయవలెను. డెలివరీ, నర్సీపట్నం సమీపంలో శ్రీ రామదాస్ మోటారు (బ్రాంచ్) పోస్టు పార్సిల్ సర్వీస్‌ద్వారా అందింపగోరడమైనది. స్టాకు సక్రమముగా మన్నది లేదని తిరిగి పంపకపోవు డబ్బు వెల్లడించబడును. బ్యాంకు ద్వారా ఆర్. ఆర్ అంగీకరింపబడదు.

పి. కాన్కరరావు,
డిస్ట్రిక్టు ఫారెస్ట్ ఆఫీసర్,
కింబూ స్లీపర్స్ డివిజన్, నర్సీపట్నం,
విశాఖపట్నం జిల్లా, ఆంధ్రప్రదేశ్.

తెలంగాణపై చర్చకు వాయిదా తీర్మానం

శాసనమండలిలో శ్రీ రామచంద్రారెడ్డి ప్రతిపాదన : సభాధ్యక్షునినిరయంవాయిదా

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబర్ 12

ప్రభుత్వం తెలంగాణా ప్రజలకు యిచ్చిన అనేక హామీలు అమలుకాకపోవడం ఏర్పడిన అసాధారణ పరిస్థితిని గురించి చర్చించి, తరుణోపాయాలను సూచించాలని కాంగ్రెసు సభ్యుడు శ్రీ కె. రామచంద్రారెడ్డి యివ్వాళ శాసన మండలిలో వాయిదా తీర్మానాన్ని ప్రతిపాదించారు.

ఇది అత్యవసర విషయంకాదనీ తీర్మానాన్ని అనుమతించవలసిన అవసరంలేదనీ అంతరంగిక శాఖామంత్రి శ్రీ జలగం వెంగళరావు ప్రకటించారు.

అధ్యక్షులు శ్రీ పిడతల రంగారెడ్డి ఆ తీర్మానాన్ని చర్చకు అనుమతించే విషయమై తమ నిర్ణయాన్ని తరువాత ప్రకటించగలమని అన్నారు.

వాయిదా తీర్మానాన్ని ప్రతిపాదించవలసి వచ్చిన అవసరాన్ని శ్రీ రామచంద్రారెడ్డి వివరిస్తూ, 8 నెలలుగా తెలంగాణాలో కనీ వినీ ఎరుగని ఆందోళన జరుగుతోందనీ, 14, 15 లక్షలమంది పిల్లలు పాఠశాలకు కళాశాలలకు వెళ్ళడం లేదనీ చెప్పారు. పరిస్థితి ప్రశాంతంగా లేదనటానికి జంట నగరాలలో నెలల తరబడి అమలులో వున్న 144వ సెక్షన్ నిదర్శనమని ఆయన తెలియజేశారు. ఆంధ్ర తెలంగాణా మధ్య వివాదం పెరుగు తోందనీ దీనిని త్వరగా పరిష్కరించక పోతే తీవ్రపరిస్థితి ఏర్పడగలదని శ్రీ రామచంద్రారెడ్డి హెచ్చరించారు.

పెద్దమనుషుల ఒప్పందానికి భంగం కలిగిందని రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ సంఘం నిర్ణయానికి వ్యతిరేకంగా ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడిందనీ, పట్టుబడ్డంగా ఏర్పడిన ప్రాంతీయ సంఘం పిపర్సుల సంఘంగా మారిపోయిందనీ శ్రీ రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. వ్యవసాయ భూముల నిర్క్రయం ప్రాంతీయ సంఘం పరిధిలో జరగటం లేదనీ, ప్రభుత్వ వ్యయం ఆంధ్ర తెలంగాణాల మధ్య నిర్దేశింపబడిన దామాషాలో జరగలేదనీ ఆయన అన్నారు.

అసలే వ్యవసాయపన్ను తెలంగాణాలో ఎక్కువగా వుండగా యింకా పెంచి ఆంధ్రలో తగ్గించారనీ నీటిపారుదల ఏపతి విద్యుచ్ఛక్తి పరపరాలలో కూడా దామాషాను పాటించక పోవటంతో తెలంగాణా గ్రామీణ ప్రాంతాలలో కూడా అసంతృప్తి, ప్రభుత్వం పట్ల వ్యతిరేకత పెరిగాయనీ శ్రీ రామచంద్రారెడ్డి పేర్కొన్నారు.

12, 13 పిండ్లు యిన్నీ అవ్వాయాలు జరిగిన తరువాత గొప్ప ఆందోళన ప్రారంభమయి నిత్యజీవితం స్థంభించి పోయిందనీ గ్రామాధికారులు నమ్మి చేస్తున్నారనీ, తమ పిల్లల కార్యాలయాలు పనిచేయటంలేదనీ చెప్పారు మనవులు బాగు చేయటానికి ఏదైనా మార్గం చూపడానికి సభవారు చర్చించి నిర్ణయించాలని శ్రీ రామచంద్రారెడ్డి చెప్పారు

శ్రీ ఎర్నేని లింగయ్య (కాం) మాట్లాడుతూ, ఉభయ శాసన సభలలో అనేక రాష్ట్రాల పోలీసులు కావలాల మధ్య జరుగుతున్నాయి కాపున పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో గ్రహించాలని అన్నారు. రాష్ట్ర అయిక్యతకు తెలంగాణా ప్రజలకు సంతృప్తి కలిగించే చర్యలు యీ ప్రభుత్వం ఏమి చేయకుండా నిద్రపోతోందని ఆయన విమర్శించారు.

శ్రీ జి. వి. మిధాకర్ మాట్లాడుతూ గత 3 మాసాలుగా తెలంగాణా ప్రాంతంలో అసాధారణపరిస్థితి ఏర్పడిఉన్నదని అన్నారు. దీనివలన రాష్ట్రంలో 36 శాతం ప్రజానీకం దెబ్బ తిన్నదని ఆయన చెప్పారు.

శ్రీ పాంచజన్యం శాసన సభ్యులకే రక్షణ లేని పరిస్థితి ఏర్పడిందన్నారు.

శ్రీ జె. ముత్యాలెడ్డి విషయం నుండిబయట పడడానికి సభవారు చర్చించి మార్గం కనుగొనాలన్నారు.

శ్రీ వి. వి. రావువారి మాట్లాడుతూ, సెప్టెంబరు 17 నుండి ఉద్యమం నిస్తేజం చేస్తామని ఆందోళనకారులు చెబుతున్నారనీ కావున ఏ పరిణామాలు ఏర్పడతాయో చెప్పలేమనీ శాంతి భద్రతల కోసం ప్రజల సొమ్ము దుబారా చేయబడుతోందనీ విద్యార్థులను పాఠశాలకు తీసుకు వచ్చేందుకు పోలీసు పరిస్థితి కల్పించాలనీ అన్నారు.

అధ్యక్షులు శ్రీ రంగారెడ్డి వాయిదా తీర్మానాన్ని ఆమోదించవలసిన నిబంధనలు చూసి నిర్ణయం తరువాత ప్రకటిస్తామని అన్నారు.

భారత-పాకిస్తాన్ సంబంధాల సమస్య

పాక్ సహాయ నిరాకరణ వైఖరి : ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి వివరణ

కలకత్తా, సెప్టెంబర్ 12:

పాకిస్తాన్‌తో సంబంధాలు మామూలుదశకు రావాలనీ భారత్ కోరుతున్నదనీ, కాని యిందుకు అవతలి పక్షం నుంచి "దాదాపుగా సమాధానమేమీ లేదు"నని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడిక్కడ చెప్పారు.

రాజభవన్‌లో జరిగిన విందులో ఒక విలేకరి పాకిస్తాన్‌కు ప్రయోజనానికి సంబంధించిన ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, మామూలు సంబంధాలు లేకపోతే అప్పుడప్పుడు యుద్ధం ఏర్పడుతుందని ఆమె అన్నారు. అలాంటి పరిస్థితుల్లో, "ప్రతి పక్షం సందర్భాన్ని పరిశీలించి, ప్రపంచ స్థాయిలో మాట్లాడి ఆయా వ్యక్తులకు సహాయపడడం" కన్నా భారత్ చేయగలిగిందేమీ లేదని ఆమె చెప్పారు.

పాకిస్తాన్‌తో మామూలు సంబంధాలు నెలకొల్పడానికి "ఒకటి రెండు చిన్న చర్యలు" గైకొనడం జరిగిందనీ, కాని అవతలి పక్షం అందుకు అనుకూలమైన విధంగా దాదాపు వ్యవహరించలేదనీ ఆమె తెలిపారు.

పాకిస్తాన్ "సహాయ నిరాకరణ" వైఖరి అవలంబించినా, సంబంధాలు మామూలు దశకు తీసుకు రావడానికి దౌత్య, అతితర స్థాయిలో భారత్ తన కృషిని కొనసాగించ గలదని ఆమె చెప్పారు.

ప్రధాన మంత్రికి ఘనస్వాగతం

విమానాశ్రయంవద్ద విద్యార్థుల ఘర్షణ : 10 మందికి గాయాలు

కలకత్తా, సెప్టెంబరు 12: ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి యీ రోజు మధ్యాహ్నం లాండీనుంచి ఇక్కడికి రాగానే, ఆమెకు ఘనమైన స్వాగతం లభించింది. ప్రధానమంత్రి నిర్ణీతసమయానికి ఒక అరగంట ఆలస్యంగా సాయంత్రం 4—15 కు వచ్చారు. అంతకుముందు విమానాశ్రయం వద్ద చేరిన వేలాదిప్రజలు ప్రధాని 'పుష్పక' విమానం నుంచి దిగగానే హర్షధ్వానాలు చేశారు.

కేంద్ర ఉక్కుశాఖా మంత్రి శ్రీ సి. ఎం. పూనాచా, కేంద్రఉపమంత్రిణి శ్రీమతి నందినీ శతపథి, బీహార్ పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ ఎ. పి. శర్మ కూడా శ్రీమతి గాంధితో పాటు వచ్చారు.

విమానాశ్రయంవద్ద పశ్చిమబెంగాల్ తాత్కాలిక గవర్నర్ శ్రీ డి. ఎస్. పిన్జా, ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌ముఖర్జీ, పి. సి. సి. అధ్యక్షుడు డాక్టర్ పి. సి. ముందర్, కేంద్రంలో రైల్వే సహాయ మంత్రి శ్రీ మరిమళఘోష్, కాసన సభలో కాంగ్రెస్ పార్టీనాయకుడు శ్రీ సిద్ధాంతశంకర్‌రే ప్రభృతులు ప్రధానికి స్వాగతం ఇచ్చారు.

విమానాశ్రయానికి చెందిన ప్రముఖులు వెళ్ళేగేటు వద్ద కాంగ్రెస్, పి. ఎస్. పీ.లకు చెందిన విద్యార్థుల సభ్యఘర్షణ జరగడంతో అంతవరకు ప్రశాంతంగా ఉన్నవాతావరణం ఉద్విగ్నత చెందింది. ఈ ఉభయ వర్గాలను పోలీసులు హెచ్చరించి చెదరగొట్టారు. విద్యార్థులు పరస్పరం రాళ్ళు విసిరికొన్నారు. పి. ఎస్. పి. వర్గంవారు కాంగ్రెస్ వ్యతిరేక నినాదాలు చేశారు.

ఈ సంఘర్షణలో ఐదేసం పదిమంది గాయపడ్డారు. వీరిలో ఇద్దరు పోలీసు అధికారులు ఉన్నారు.

మొదటిసంఘర్షణ ప్రధాని విమానం దిగడానికి పదినిముషాల ముందు జరిగింది. ఈ కొట్లాటవల్ల ప్రధానమంత్రి మెయిన్ గేటు ద్వారాకాక, ప్రత్యేకగేటుద్వారాబయటికివెళ్ళారు.

ప్రధానికి స్వాగతం ఇవ్వడానికి వచ్చిన కాంగ్రెస్ వాదులను తమ కోర్కెల సాధనకు ప్రదర్శన చేయదలచిన సోషలిస్టు వాదులను పోలీసులు విమానాశ్రయంవద్ద ఆపు చేశారు.

ప్రధాని విమానాశ్రయంనుంచి వెళ్ళిపోయిన తరువాత పోలీసులు లాఠీలను ప్రయోగించి ప్రదర్శకులను లతిమోదేశారు.

ఈ సందర్భంగా అరెస్టు లేమీ జరుగలేదని పోలీసులు చెప్పారు.

విమానాశ్రయం నుంచి రాజభవన్‌కు 17 కిలోమీటర్ల రోడ్డు పొడవునా వేలాది స్త్రీ పురుషులు, పిల్లలు బారులుతీర్చి నిలబడి ప్రధానికి స్వాగతం చెప్పారు. అమె తమ వద్దకు రాగానే హర్షధ్వానాలు చేశారు. అనేక చోట్ల శ్రీమతి ఇందిరాగాంధి చిత్రపటాలను వేలాడగట్టారు. కొన్ని చోట్ల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప చిత్రాలను కూడా వాలంటీర్లు పట్టుకుని ఉన్నారు.

పలుచోట్ల శ్రీమతి గాంధి కారును ఆపి, ప్రజలు ఆమెకు పుష్పాలు బహూకరించారు

బెంగాల్‌లో గత ఫిబ్రవరిలో యునైటెడ్ ఫ్రంట్ సంక్రమిస్తగ్గం ఏర్పడిన తర్వాత శ్రీమతి గాంధి ఇక్కడికి రావడం యిదే ప్రథమం.

వాంచూ సంఘ నివేదిక

17, 18 తేదీలలో శాసన సభ సభ్యులకు సప్లయి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 12 : లంబాడా రక్షణల విషయంలో కేంద్రప్రభుత్వం నియమించిన న్యాయమూర్తి శ్రీ వాంచూ సంఘం నివేదిక ప్రతులను 17వ తేదీ గాని 18వ తేదీగాని సభ్యులందరికీ అందజేయ నున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఇవాళ కాసనసభలో చెప్పారు.

అంతకు ముందు ఆ నివేదికను గురించి ప్రస్తావిస్తూ, అసెంబ్లీ సభ్యుల నివేదిక ప్రతులను సభ్యులకు ఇవ్వాలంటే అట్టిగా అన్నారు.

మూడు నెలలు ప్రతులే ప్రచురణకు అందాయనీ, వాటిల్లో తెలుగులోకి కాసనసభ సచివాలయంలో ఉందామని ముఖ్యమంత్రి అన్నారు.

ఇది ముఖ్యమైన నివేదిక గనుక అందులో ఉన్న సూచనలను క్షుణ్ణంగా పరిశీలించడానికి ప్రతిసభ్యుడికి ఒక ప్రతి చొప్పున అందజేయాలని శ్రీ రోశయ్య కోరారు.

దాని పరిశీలనకు ఎంత సమయం కావాలో చెప్పమనీ, శ్రీ బ్రహ్మానందరెడ్డి కోరారు.

ఈ నివేదికను అమలుపరచే విషయం సిఫారసు చేయడం జరిగిందనీ ప్రభుత్వం తరఫున ఆయన అన్నారు.

ఆయన విమర్శించారు.

శ్రీ జి. వి. మిధాకర్ మాట్లాడుతూ గత 3 మాసాలుగా తెలంగాణా ప్రాంతంలో అసాధారణపరిస్థితి ఏర్పడిఉన్నదనీ అన్నారు. దీనివలన రాష్ట్రంలో 36 శాతం ప్రజానీకం దెబ్బ తిన్నదనీ ఆయన చెప్పారు.

శ్రీ పాంచజన్యం శాసన సభ్యులకే రక్షణ లేని పరిస్థితి ఏర్పడిందన్నారు.

శ్రీ జె. ముత్యాలెడ్డి విషయం నుండిబయట పడడానికి సభవారు చర్చించి మార్గం కనుగొనాలన్నారు.

శ్రీ వి. వి. రావువారి మాట్లాడుతూ, సెప్టెంబరు 17 నుండి ఉద్యమం నిస్తేజం చేస్తామని ఆందోళనకారులు చెబుతున్నారనీ కావున ఏ పరిణామాలు ఏర్పడతాయో చెప్పలేమనీ శాంతి భద్రతల కోసం ప్రజల సొమ్ము దుబారా చేయబడుతోందనీ విద్యార్థులను పాఠశాలకు తీసుకు వచ్చేందుకు పోలీసు పరిస్థితి కల్పించాలనీ అన్నారు.

అధ్యక్షులు శ్రీ రంగారెడ్డి వాయిదా తీర్మానాన్ని అనుమతించవలసిన నిబంధనలు చూసి నిర్ణయం తరువాత ప్రకటిస్తామని అన్నారు.

నియంతృత్వధోరణి అరికట్టేందుకు కృషి

కాంగ్రెసువాదులకు నిజలింగప్ప ఉద్బోధ : పేదల శ్రేయస్సుకు నడుంకట్టాలని సలహా

డెహరాడూన్, సెప్టెంబరు 12.

ప్రజాస్వామ్య సుస్థిరతకు పాటుపడాలో, నియంతృత్వ స్థాపనకు కృషిచేయాలో మనం ఇప్పుడే నిర్ణయించుకోవటం అవసరమని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప పేర్కొన్నారు.

కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో నిన్న శ్రీ నిజలింగప్ప ప్రసంగిస్తూ, బ్యాంకుల జాతీయాన్ని సమర్థిస్తూ, దేశంలో దారిద్ర్య నిర్మూలనకు ఈ చర్య కొలంకు ఒక చిన్న భాగం మాత్రమేనని అన్నారు.

జాతీయం చేయబడిన బ్యాంకులు వ్యవసాయరంగానికి, చిన్నతరహా పరిశ్రమల రంగానికి తోడ్పడగలవనీ, నిరుద్యోగం తొలగింపు కు సహాయం చేసి ఆర్థిక వ్యత్యాసాలను తొలగించడానికి కృషి చేస్తాయనీ కాంగ్రెస్ అధ్యక్షుడు వివరించారు.

రాజ్యాంగంలో పొందుపరచబడిన ప్రాథమిక హక్కులను కాపాడాలని కూడా శ్రీ నిజలింగప్ప తమ ప్రసంగంలో అన్నారు.

"ప్రస్తుత ప్రభుత్వం వాటి రక్షణకే, అవి వైదొలగాలని చెప్పటానికి సాధనాన్ని ఉన్నది. ఇది నా ప్రాథమిక హక్కు" అని శ్రీ నిజలింగప్ప అన్నారు.

కాంగ్రెసు వాయకత్వంలో ఏర్పడిన విశాల పథ కాంగ్రెసుపార్టీ ప్రజాస్వామ్య, ప్రతిపక్షాల ఆశలు మమ్ము కాక తుంచివేసి కూడా కాంగ్రెసుఅధ్యక్షుడు అన్నారు. (యు.ఎస్.ఐ.)

తమ్యూనిజానికి వ్యతిరేకంగా పోరు

దేశాన్ని కమ్యూనిజం వైపు తుడుచుపెట్టే ప్రయత్నాన్ని ప్రతిఘటించ కాంగ్రెసువాదులు పోరాటం సలాలని శ్రీ నిజలింగప్ప కాంగ్రెసు కార్యకర్తలను ఉద్బోధించారు.

కమ్యూనిస్టుల ప్రభుత్వంగల కొన్ని రాష్ట్రాలలో ప్రజా అనుకూలం పాలనలు పక్షిత కలుగడం ఉంది. ప్రజలకు అవసరమైన చర్యలను కాంగ్రెసు ఒక్కటీగ కొనగలదు.

దశాంశ కార్యక్రమాన్ని అమలుచేయనానికేనాకుండా, దేశం మంచి పేదరికాన్ని, నిరక్షరత్వాన్ని, నిరుద్యోగాన్ని, రూపు చేయటానికి కూడా కాంగ్రెసు ప్రజల్లాలు కృషి చేయాలని కాంగ్రెసు అధ్యక్షుడు అన్నారు.

తాము పెద్ద పెద్ద పెట్టుబడిదారులకు వ్యతిరేకులమని శ్రీ నిజలింగప్ప చెబుతూ, చిన్నతరహా వాణిజ్య పారిశ్రామికవేత్తలకు, రైతులకు ఎక్కువగా సహాయం జరగాలని కూడా ఆయన అన్నారు.

నౌపడా-గుణుపూర్ నారోగేజ్

చతుర్వేదిసంఘం పరిశీలన

విశాఖపట్నం, సెప్టెంబరు 12 : కేంద్ర సమాచార మంత్రి శ్రీ రోహిపాలానీ చతుర్వేది అధ్యక్షతగల ఆర్థికంగా లాభదాయకంగాని బ్రాంచి రైల్వేలైనులను సంబంధించిన సంఘం నౌపడా నుండి పర్లాకిమిడి ఎరకు నారోగేజి మార్గంపై ప్రయాణం చేశారు.

పార్లమెంటు సభ్యులు శ్రీ ఎస్. పి. చంగల్రాయనాయుడు ఎస్. పి. సామంత, శ్రీ టి. డి. పాటిలులు ఆ సంఘంలో ఉన్నారు. ఎస్. ఇ. రైల్వే డివిజనల్ మేనేజరింగ్ డైరెక్టర్ కిషన్ చంద్ర, లదితర రైల్వే అధికారులు కూడా వారి వెంట ప్రయాణించారు. ఆ రైలుపట్టాలపై సాగించే సామాన్యులు పరిశీలించేదేశ్యంలో వారు పరిశీలించారు.

నౌపడా నుంచి పరిస్థితిలోని గుమ్మడిపురం ఎరకు నారోగేజ్ మార్గాన్ని తిరిగివెనుకకు సాగించే ఆవకాశం పరిశీలిస్తే వారి ఉద్దేశ్యం.

ఈ రైలుకు పంపబడిన రాయితీలు రాయితీలుగా ఉన్నందున ఈ రైలుకు లాభదాయకంగా నడపగలమని సంఘం సభ్యులు అభిప్రాయపడ్డారు.

ఈ రైలుకు కొనసాగించడానికి సంఘం పలు కొన్నిసిఫారసులు చేస్తారు. ప్రయాణీకుల రాక పోకలు, సరకుల రవాణాకు సంబంధించిన సిఫారసులు కూడా చేస్తారు.

రైల్వేలు లాభదాయకంగా ఉండాలని కోరుతూ ప్రజల అభ్యర్థనలు పరిశీలించారు. [illegible] చేశారు. (యు. ఎ)

ఇతర పార్టీలతో కాంగ్రెస్ పొత్తు

ప్రధాని స్పష్టీకరణ

పాట్నా, సెప్టెంబర్ 12 : నిర్దిష్ట ప్రజోద్యమ ప్రయోజనాల ఉద్దేశంతో కాంగ్రెస్ ఇతర పార్టీలతో పొత్తు కుదుర్చుకోవడం సాధ్యమని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ ఇక్కడ కాంగ్రెస్ కార్యకర్తల సభలో చెప్పారు.

కాంగ్రెసుకు స్థిరమైన విధానాలు, కార్యక్రమాలు సిద్ధాంతాలు కలవని, ఇతర పార్టీలు కాంగ్రెస్ సిద్ధాంతాలు అంగీకరిస్తామంటూ అల్పవిషయం దృష్టిలో పెట్టుకోవాలని ఆమె అన్నారు.

—:o:—

ఉంపుడు కత్తెను హత్య చేసినందుకు యావజ్జీవ జైలు

కృష్ణాజిల్లా జడ్జీతీర్పు

విజయవాడ, సెప్టెంబరు 12 . విజయవాడకు చెందిన చేలకుర్తి వెంకయ్యనేవ్యక్తి తన ఉంపుడు కత్తె కోటేశ్వరమ్మను హత్య చేసినందుకు, కృష్ణా జిల్లా సెషన్స్ న్యాయమూర్తి శ్రీ పి. ఎస్. అనంత్ యావజ్జీవ కారాగార శిక్ష విధించారు.

సోయిన ఫిబ్రవరి 18వ తేదీ సాయంత్రం 4 గంటలకు నెలకుర్తి వెంకయ్య దుర్గాపురంలోని కోటేశ్వరమ్మ యింట్లో ఆమెపై కిరసనాయిల్ పోసి నిప్పు పెట్టాడు. రెండోగా సంబంధమైన అనూయ కారణంగా తన పని చేశాడు. మరుసటి రోజు తెల్లవారు జామున ఆమె విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో మరణించింది.

విజయవాడ పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీ డి. వి. నరసింహమూర్తి, సి. ఐ. ఎస్., శ్రీ పి. సత్యనారాయణ, సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ పి. ఆది నారాయణల సహాయంతో ఈ కేసును దర్యాప్తు చేశారు.

మంత్రి లోగ్నోన్ ప్రసంగం

వాషింగ్టన్, సెప్టెంబర్ 12: అమెరికా అధ్యక్షుడు శ్రీ విక్టర్ బాచ్ గురువారం, సెప్టెంబరు 18 న తేదీనాడు ఐక్యరాజ్య సమితి సర్వప్రతినిధిసభలో ప్రసంగించగలరని వైట్‌హౌస్ నిన్న ప్రకటించింది.

అదే రోజున ఆయన సోవియట్ విదేశాంగమంత్రి శ్రీ గ్రోమికోమ కూడా కలుసుకోనవచ్చునని నిత్యసమీయ వర్గాలవారు చెప్పారు.

పరాహాలకు కుటుంబనియంత్రణ

హైదరాబాద్, సెప్టెంబరు 12: విజయవాడ పట్టణంలో పరాహాలకు కూడా కుటుంబ నియంత్రణ అవసరమవుతున్నది!

విజయవాడలో పరాహాల సంతతి త్వరితగతిగా పెరిగి పోతుండడంవల్ల శ్రీ బి. పుపిరెడ్డి నిన్న శాసనసభలో దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ జనాభా పెరిగిపోకుండా వాటికి 'నిరోధ్' వంటిదేదైనా ప్రభుత్వం యివ్వగలదా అని ఆయన ప్రశ్నించారు.

(యు. ఎస్. ఐ.

రష్యా సరిహద్దుకు దూరంగా చైనా అణుశక్తి సంస్థ తరలింపు

మాస్కో, సెప్టెంబరు 12: పింకీ యాంగ్ రాష్ట్రంలోని లాప్‌నార్‌వద్దగల అణుశక్తి సంస్థను సోవియట్ సరిహద్దుకు దూరంగా ఉత్తర టిబెట్‌లోని ఒక స్థలానికి చైనా తరలిస్తున్నదని, యుక్కడకు వార్తలు అందాయి.

ఈ అణుశక్తి సంస్థలో అణుబాంబు ఉత్పత్తి కర్మాగారం, హైడ్రోజన్ బాంబు కర్మాగారం వున్నాయి. వీటి తరలింపు ఏడాది క్రిందట ప్రారంభమైనదనీ యుక్కడకు అందిన వార్తలు తెలుపుతున్నాయి.

అయితే యుంలపరకు యుందులో కొద్ది భాగమే తరలింపబడిందనీ తెలుస్తున్నది.

ఈ సంస్థను పశ్చిమాన్ యొక్క కొత్త స్థలం గురించి ఇచ్చిటంగా తలియరాక పోయినప్పటికీ బాంబులు పేలుడు కుట్టుపనుల్లో లోపం ప్రారంభంలో దానిని సంకేతపుచ్చుగని ఎప్పుడు పంచబడుతున్నది. ఉత్తర వియత్నాం, దక్షిణ వియత్నాంలోని తొలుతల్లోగల అన్యాయాన్ని బాంబులు పేలుడు అవకాశాలు కష్ట సాధ్యమవుతున్నవి.

[illegible] సంస్థలో పనిచేస్తున్న శాస్త్రవేత్తలు ప్రభుత్వాల అభిప్రాయాలు ఎలా ఎంటాయో తెలుసుకోవడానికి సోవియట్ యూనియన్ ప్రయత్నిస్తున్నదని యిటీవల వాషింగ్టన్‌నుంచి వార్తలు వచ్చాయి. అయితే దాడికి సోవియట్ యూనియన్ నిర్ణయించినప్పుడు విశ్వాసాన్ని కూడా వార్తలు ఖండించాయి.

లాప్‌నార్ పై రాష్ట్రదాడి అవకాశాలను పరిగణనలోకి తీసుకొని సంస్థ తరలింపును చైనీయులు ప్రారంభించినట్లు కనిపిస్తుంది.

—:o:—

ప్రాజెక్టులకింద మునిగిన భూములు

పరిహారం చెల్లింపులో జాప్యంపై విమర్శ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 12: ప్రాజెక్టులు నిర్మాణం ఫలితంగా మునిగిపోయే భూముల ప్రజలకు ఇస్తున్న పరిహారం భూములు మునిగి పోయిన చాలా కాలానికిగాని లభించటం లేదని చెబుతూ యీ అంశానికి సభ్యులు కొందరు శాసన సభలో యివ్వాళ గట్టిగా నిరసన తెలియ జేశారు.

ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ ఆర్. మహేందర్, శ్రీ ఎం. వెంకటస్వామినాయుడు నాగ ప్రశ్నలకు నీటి పారుదల మంత్రి శ్రీ కిలం సిద్ధారెడ్డి జవాబు యిచ్చినప్పుడు సభ్యులు పై ధ్వనులు చేశారు.

పరిహారం చెల్లించటం కోసం అయా జిల్లాల అధికార్ల అదీనంలోనే కొంత డబ్బు వుంటుందనీ ఆయాభూములను స్వాధీనం చేసుకోనగానే పరిహారం చెల్లించటం జరుగుతుందనీ సమాధానంలో అందుకనే పరిశీలిస్తామని మంత్రి చెప్పారు.

అధికారుల దగ్గర డబ్బు వుండటంవలన వీటిని పకాలంలో అందటం లేదని శ్రీ వి. రాజగోపాలస్వామయ్య అన్నారు.

సూచన: భూములు మునిగి పోయిన విళ్ళతరఫడి ఆ భూముల పైన ప్రభుత్వం పన్ను కూడ [illegible] వున్నాయి.

వ్యవసాయాభివృద్ధిలో ప్రభుత్వం శూన్య హస్తాలు

—అసెంబ్లీలో విమర్శలు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 11 : వ్యవసాయోత్పత్తిలో ప్రభుత్వ విధానం శుష్క ప్రేలాపనా—శూన్యహస్తాలు మాదిరిగా ఉందని స్వతంత్ర పార్టీ సభ్యుడు శ్రీ ఛెంకుల సదానందం నేడు శాసన సభలో వ్యవసాయం, పశు పోషణ, మత్స్య, అటవీశాఖ పద్దులపై చర్చను ప్రారంభిస్తూ విమర్శించారు.

ఉపసభాపతి శ్రీ వాసుదేవనాయుడు అధ్యక్ష స్థానంలో వున్నారు.

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ యార్లగడ్డ సూర్యనారాయణ మూర్తి మాట్లాడుతూ, తాలూకు లెగులు నివారణకు వ్యవసాయశాఖ చేసిన కృషిని ప్రశంసించారు.

వెరకు రైతులకు టన్నుకు నూరు రూపాయలుచెల్లించేటట్లు చూడాలనీ ఆయనఅన్నారు. పరిశ్రమలతో పాటు వ్యవసాయ రంగంఅభివృద్ధి జరిగినట్లయితే నిరుద్యోగ సమస్య పరిష్కారం మవుతుందని ఆయన చెప్పారు.

శ్రీ ఆర్. మహేందర్(స్వ) మాట్లాడుతూ వ్యవసాయాభివృద్ధికి అధిక ప్రాధాన్యం యివ్వాలనీ, లేనిచో నిటా 150 కోట్ల రూపాయల విలువగల ఆహారధాన్యాలు దిగుమతి చేసుకోవలసిన దుర్గతి తప్పదని హెచ్చరించారు. చిన్నకారు రైతులకు నిధిగా ఋణాలు యివ్వాలని ఆయన చెప్పారు.

శ్రీ మాలే వెంకటనారాయణ (కాం) మాట్లాడుతూ, రైతాంగానికి ట్రాక్టర్లు అదుపులో అందడం లేదనీ, కోస్తాలో ప్రాంతంలో మత్స్య పరిశ్రమ వృద్ధి చేయాలనీ చెప్పారు.

శ్రీ బజవాడ పాపిరెడ్డి (కాం) మాట్లాడుతూ, ద్రవ్యపరిధికి అయిదుగురు భర్తలనీ వ్యవసాయశాఖ కార్యదర్శికి నలుగురు భర్తలనీ చమత్కరించారు. గన్నవరంలోని సీమ పందిమాంసం ఫ్యాక్టరీ యింతవరకు పూర్తికాలేదనీ, అక్కడ పందులు జాస్తి అయ్యాయనీ చెబుతూ, వాటిని విజయవాడకు పంపుతారా అని ప్రశ్నించారు.

రాష్ట్రంలో కాఫీ తోటలు పెంచాలని ఆయన సూచించారు. ధాన్యం దొరకనివెంకటగిరిలో బియ్యం పంట పెట్టారనియిండి మరీ దోయ్యగావున్నదని ఆయన విమర్శించారు. అగ్రికల్చరల్ బి. ఎస్. సి. కోర్సులో సీట్లు గ్రామీణ ప్రాంతంవారికి యివ్వాలని ఆయన చెప్పారు.

డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు (కాం) మాట్లాడుతూ, ఉత్పత్తి దారులే విని యోగదారులు సహకార సంఘాలు ఏర్పాటు చేయాలని అన్నారు. రసాయనిక ఎరువులవల్ల పుట్టుకురువు వ్యాధి వస్తున్నదనీ అంటున్నారనీ అలాగే ఐ. ఆర్. 8 వరి సాగు వల్ల ఎక్కువ రాలుబడి పుచ్చిపుచ్చిపోతే ఆ బియ్యం తినడంవల్ల కడుపునొప్పి వస్తున్నదంటున్నారనీ, ఈ విషయాలపై శాస్త్ర పరిశోధన చేయాలని ఆయన చెప్పారు.

శ్రీ ముద్రగడ నిరంజనరావు (జనసంఘ్) ప్రసంగిస్తూ బెల్లానికి మార్కెట్ కల్పించాలనీ కాఫీ తోటలను ఏకొద్ది మందికో కట్టబెట్టకి ఎక్కువ మందికి యివ్వాలనీ సూ

పశ్చిమాసియాలో శాంతి సాధన కృషి

గట్టి చర్యలు గైకొనాలని భద్రతామండలికి భారత్, అల్జీరియాల విజ్ఞప్తి

న్యూయార్క్, సెప్టెంబర్ 12:

పశ్చిమాసియాలో శాంతిసాధనకు సక్రమమైన చర్యలు తీసుకోవాలని భద్రతామండలికి భారత్ విజ్ఞప్తి చేసింది.

1967 నవంబరు 22 న చేసిన భద్రతా మండలి చేసిన తీర్మానం గట్టిగా అమలు జరిగేటట్లు చూడాలని, ఈ తీర్మానం మరింత ప్రక్కన లోప పట్టరాదని భారత ప్రతినిధి హెచ్చరించారు.

తెరుసవెంలోని అల్‌అక్సా మసీదును ఇజ్రేలీలు ధ్వంసం చేసిన ఉదంతంపై భద్రతా మండలి విస్తృత చర్చను తిరిగి ప్రారంభించినప్పుడు భారత్, అల్జీరియా, సోవియట్ ప్రతినిధులు మాట్లాడుతూ, భద్రతా మండలి తీర్మానాలను ఇజ్రేలీ అమలు పరచేటట్లు మండలి గట్టి చర్యలు గైకొనాలని కోరారు చెప్పారు.

భారత ప్రతినిధి శ్రీ సమర్‌సేన్ మాట్లాడుతూ, అల్‌అక్సా మసీదు దగ్ధం సంఘటన మత సంబంధమైన సమస్య కాదని, అది రాజకీయమైన చర్యేనని, ఇలాంటి చర్యలు పశ్చిమాసియాలో శాంతి సాధనకు తీవ్ర అవరోధం కలిగిస్తాయిని హెచ్చరించారు.

ఇజ్రేలీకు విశేషంగా ఆయుధాలు, పాంటమ్ జెట్ విమానాలు అమెరికా సరఫరా చేస్తున్నట్టు అల్జీరియా ప్రతినిధి వివరించారు.

అల్‌అక్సా మసీదు సంఘటనను మత సంబంధమైనదిగా చిత్రించడానికి ఇరాన్, టర్కీ, ఇజ్రేలు బలపరచే కొన్ని పాశ్చాత్య దేశాలు ప్రయత్నించాయి. కాని ఈ వాదానికి బలం చేకూరలేదు.

అల్జీరియా, పాకిస్తాన్, సెనెగల్ దేశాలు సంయుక్తంగా ఒక తీర్మానాన్ని రేపు ప్రవేశపెట్టదలచాయి.

నిన్నటి సమావేశానంతరం అరబ్ దేశాల ప్రతినిధులు పెక్కు మంది భారత ప్రతినిధి సమర్‌సేన్‌ను కలుసుకుని ఆయన చేసిన ప్రసంగానికి అభినందనలు తెలిపారు.

తెరుసలెం పగరం సమస్య లోగడ చర్చకు వచ్చిన సందర్భాలలో పాశ్చాత్య దేశాలు అరబ్ లను సమర్థించాయి కాని ఈసారి అల్జీరియా, పాకిస్తాన్‌లు ప్రతిపాదించే తీర్మానం పాశ్చాత్య దేశాలు ఇకనుక పెట్టగలవని పరిశీలకులు భావిస్తున్నారు.

---:o:---

ఇంఫాల్, సెప్టెంబరు 12: తూర్పు గోదావరి జిల్లా, కొత్తపేట పట్టణంలో కల, హయ్యర్ సెకండరీ పాఠశాలను, జూనియర్ కళాశాలగా మార్చుతూ ప్రభుత్వం ఉత్తర్వు జారీ చేసినట్లు, ఎడ్యుకేషన్ ట్రస్టు ఉపాధ్యక్షుడు శ్రీ దెందులూరి సీతారామరావు పత్రికా విలేకరులకు చెప్పారు. వ్య. వి.

ఇండోనీసియాలో రామాయణ ఉత్సవాలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12: 1970 లో ఆసియా దేశాల రామాయణ ఉత్సవాన్ని నిర్వహించాలని ఇండోనీసియా నిర్ణయించింది. ఈ ఉత్సవాల నిర్వహణకు ప్రపంచ విజ్ఞాన సంస్థ సహకరిస్తుంది.

ఈ ఉత్సవంలో పాల్గొనేందుకు రామాయణంలో సంబంధం కలిగిన దేశాలను ఆహ్వానిస్తామని ఇండోనీసియా సాంస్కృతిక మంత్రి ప్రొఫెసర్ ఇ.వి. కుంత్రా విన్న ఈక్కడ తెలియజేశారు.

ప్రొఫెసర్ మంత్రా విన్న ఇక్కడ కేంద్ర విద్యాశాఖ మంత్రి శ్రీ భక్తదర్శన్‌ను కలుసుకుని రామాయణోత్సవానికి భారత ప్రతినిధివర్గాన్ని సంపంపవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

అడవుల రక్షణ ప్రాముఖ్యత

ఆటవీశాఖ పద్దును ప్రతివాదిస్తూ శాసనసభలో మంత్రి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 12: రాష్ట్ర శాసనసభలో ఆటవీశాఖ మంత్రి శ్రీ పాలి సూర్యనారాయణరాజు నిన్న 3,02,89,000 రూపాయల ఆటవీశాఖ పద్దును ప్రతిపాదించారు.

రాష్ట్రంలోని భూభాగంలో ఆటవీ ప్రాంతం శుమారు 24 శాతం అని, జాతీయ ఆటవీ విధానంలో పేర్కొన్న ముప్పయి ఒకటిన్నర శాతానికి యిది తక్కువని మంత్రి అన్నారు.

మూడవ ప్రణాళికలో అడవుల పరంగలో ఎన్నుపెట్టిన మొత్తం చాలా తక్కువ. నిధుల కొరత వలన నాల్గవ ప్రణాళికలో కూడా యీ రంగానికి అవసరమైన నిధులు కేటాయింపులేక పోయాము అడవులలో పశువుల కేసు. నేనారు ప్రధానంగా గిరిజనులే కాబట్టి అడవుల కార్యక్రమం ప్రధానంగా కార్మికులలో కూడియేవి ఆటవీ కార్యక్రమం ప్రధానంగా గిరిజనులకు ఉపాధి కల్పించే కార్యక్రమం కాబట్టి దీనికి ఎక్కువ నిధులు కేటాయించడం అవసరం అని మంత్రి వివరించారు.

ఇంతవరకు ఆటవీశాఖను ఆదాయం దృష్టితోనే చూస్తూవచ్చారు అది చాలా తప్పు. అడవులను వివిధ పద్ధతుల ద్వారా పరిరక్షించటంలో ఎంత మాత్రం అలక్ష్యం పనికి రాదు అని మంత్రి స్పష్టం చేశారు.

గుజరాత్, మహారాష్ట్రలలో వరదలు: పలువురి మృతి

వేలాది జనానికి నిర్వాసితులు: వరదల నిరోధానికి మహారాష్ట్ర బృహత్ పథకం

అహ్మదాబాద్, సెప్టెంబరు 12. దక్షిణ గుజరాత్‌లో మూడు లోజల పాటు కురిసిన భారీ వర్షం కారణంగా, వరదలు వచ్చిన దరిమిలా పరిస్థితి విన్న మెరుగుపడింది. తాపీ నది వరదలు మొన్న రాత్రి నుంచి తగ్గుముఖం పట్టాయి.

తాపీనది ఎరుపు మట్టం మున్న 96.6 అడుగుల స్థాయికి ఉన్నది. అది అపాయకర స్థాయికి 1స్థర అడుగులు మాత్రమే. నిన్న మధ్యాహ్నానికి వరదమట్టం 89.5 అడుగులకు తగ్గింది.

సూరత్, బరోచ్ పట్టణాలలోనూ, జిల్లాలోనూ ఉధృతమైన వర్షపు ప్రాంతాలనుండి ఇంతవరకు సుమారు 20 వేల మంది వాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలించడం జరిగింది. బరోడాకు సుమారు 25 కిలోమీటర్ల దూరంలో వర్షాలు రైల్వేకు చెందిన చేలపూర్ స్టేషన్ సమీపాన చిక్కుపడిన ఒక రైలులోంచి ప్రయాణీకులే జాడ తెలియకుండాపోయిన 14 మందిలో నిన్న రాత్రికి 12 మంది ఆచూకీ తెలిసిందని, మిగతా ఇద్దరి కోసం ఇంకా అన్వేషణ జరుగుతోందని తెలిసింది.

బరోడాలో ఇ. ఎం. సి. స్కూల్ పిల్లలు వెళుతున్న ఒక జీపు ఆచూకీ కూడా తెలియలేదు. అతడు వరదనీటిలో జారిపడి చచ్చి పోయినట్లు పిల్లలకు పిడ్యాదు అందింది.

బ్రోచ్ పట్టణం వద్ద 32.10 అడుగులకు చేరిన నర్మదా నది నీటిమట్టం (ప్రమాదకర స్థాయి 27 అడుగులు) నిన్న రాత్రి 29.25 అడుగులకు తగ్గింది.

వర్షపు ప్రాంతాలనుంచి భారీ యెత్తున సుమారు 2400 మంది జనానికి పౌరసంబంధ అధికారులు భోజన వసతి యేర్పాటు కల్పిస్తున్నారు.

బరోడా పట్టణం వద్ద విశ్వామిత్రనది వరదమట్టం నిన్న సాయంత్రం ఒక అడుగు తగ్గింది. అయితే ఆజ్వా రిజర్వాయరు నీటి మట్టం క్రమేపీ పెరుగుతున్నది.

బరోడాపట్టణ శివార్లలో నివాస బల కేంద్రం సమీపాన వరద నీటిలో చిక్కుపడిన 20 కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

పట్టణంలో నిన్న రెండవ రోజున స్కూళ్లు, కాలేజీలు మూసివేశారు.

మొన్న రాత్రి నుంచి వాన కురిపోయింది. అయినప్పటికీ నుంచి జాగ్రత్త చర్యగా 500 మంది జనాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

విశ్వామిత్రనది ఒడ్డునగల జనతా ప్రదర్శన శాలలోని జంతువులను కూడా సురక్షిత ప్రాంతాలకు చేర్చారు.

మహారాష్ట్రలో 30 మంది మృతి

ఔరంగాబాద్, సెప్టెంబర్ 12: మరాఠ్వాడాలోనూ, పశ్చిమ మహారాష్ట్రలోనూ కుంభవృష్టి వల్ల, వరదల వల్ల నిన్నటిదాకా నష్టపోయిన కొంత మెరుగుపడినప్పటికీ, ఇక్కడకు సుమారు 48 కిలోమీటర్ల దూరంలోని పైఠన్ వద్ద గోదావరి నది వరద మట్టం బాగా పెరిగినట్లు అధికారిక వార్తలు అందాయి.

పైఠన్ పట్టణంలో వరదనీరు చొచ్చుకుని ఎక్కడ ప్రాంతాన్ని విస్తరించడం జరుగుతుంది.

1969-70 సంవత్సర కార్యక్రమం

1969—70 సంవత్సరంలో హైదరాబాదు పాడి కేంద్రము, ప్రధాన రోడ్లు, రోడ్లు, నీటి సరఫరా, గిడ్డంగుల అభివృద్ధి అవసరమైన పనులు, యంత్రసామగ్రి, పశువులు, పశుగ్రాసం నిర్వహణ వంటి పనుల నిమిత్తం రూ.5.50 లక్షలు కేటాయించారు. హైదరాబాదు పాడి కేంద్రాన్ని పటిష్టం చేయడానికి రూ. 3.00 లక్షలు కేటాయించడం జరిగింది. హైదరాబాదు పాడి క్షేత్రానికి రెండు బార్న్‌లు, కొత్త బార్న్ నిర్మించి, పశువులకు అవసరమైన నీటి సదుపాయం కల్పించడానికి రూ. 3.00 లక్షలు కేటాయించారు. మిగతా లక్ష రూపాయలు పనులు పూర్తి చేయడానికి ఉపయోగిస్తారు. ప్రస్తుత సంవత్సరంలో పాల సేకరణ 60,000 లీటర్లు [illegible] హైదరాబాదు పాల సేకరణ ప్రాంతంలో నిత్య ఉత్పత్తి సాధించాలని ప్రతిపాదించారు. హైదరాబాదు ప్రాంతంలో 70 పాల సేకరణ కేంద్రాలు ఉన్నాయి. ఈ కేంద్ర ఉపకరణాలు [illegible] కేంద్రాలలో పనిచేయడం పాల ఆధారిత పరిశ్రమలలో శిక్షణనిస్తారు. ఈ సంవత్సర కాలంలో ఎక్కువ మార్గాలను విస్తరించి హైదరాబాదు పాడి క్షేత్రం గ్రామీణ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి [illegible] పని చేస్తున్న పాల సేకరణ కేంద్రాలు అభివృద్ధి చేయడంతో ప్రాంతాల వివరాలను ఈ వ్యాపారికి అతనికి అప్పగించిన మ్యాప్‌లో చూపబడినాయి. దీనికి తోడు నర్సిడి పాలరంగానికి కార్యక్రమం, పాఠశాల విద్యార్థులకు ఉచిత మధ్యాహ్న భోజన కార్యక్రమాలను త్వరలోనే ప్రారంభించనున్నారు. ఇందుకు సంబంధించిన ప్రాథమిక చర్యలు తీసుకోబడుతున్నాయి.

తెలంగాణాలోని ఆంధ్ర ఉపాధ్యాయులు

ఆంధ్ర ప్రాంతానికి బదిలీకి శాసనమండలిలో విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 12: తెలంగాణాలో ప్రభుత్వం సమీపం అధికారిక పాఠశాలలో పని చేస్తున్న ఆంధ్ర ప్రాంతపు ఉపాధ్యాయులు ఆంధ్రప్రాంతానికి బదిలీచేయమని కోరుతున్నారని, వారికి ఆంధ్ర ప్రాంతంలో ఉద్యోగపదోన్నతి కల్పించడంలో ప్రభుత్వం ప్రాధాన్యతను ఇవ్వాలని ఇవాళ శాసనమండలిలో కొందరు సభ్యులు కోరారు.

ఈ విధంగా బదిలీ కోరే ఉపాధ్యాయుల దరఖాస్తులను సమీపభాగంలో పరిశీలించమని కోరుతూ ఆయా సమీపాధికారులు తరుపవలసిన అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు పంపుతున్నదని. అయితే ప్రత్యేక ప్రాధాన్యతను ఈ ఉపాధ్యాయులకు ఇవ్వాలనేదిగా ప్రభుత్వం ఆదేశించడానికి సిద్ధంగాలు అనుమతించమని విద్యామంత్రి చెప్పారు.

ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ కె. కోటేశ్వరరావు వేసిన స్వల్ప వ్యవధి ప్రశ్నకు ఇచ్చిన సమాధానాలలో ఉత్పన్నమైన ఉప ప్రశ్నలకు సమాధానంగా మంత్రి పై విధంగా అన్నారు.

ఈ ఉపాధ్యాయులను బిల్లు పరిషత్తులు నిర్వహించే పాఠశాలలో నియమించడం కష్టం కాదని సభ్యులు శ్రీయుతులు గంటూరు బాపయ్య, ఎస్. టి. పి. వి. కూర్మా చర్యలు ప్రభుతులు అన్నారు.

అంతకు ముందు శ్రీ కోటేశ్వరరావు ప్రశ్నకు జవాబిస్తూ, ఇంతవరకు తెలంగాణాలో జిల్లా పరిషత్తుల ఆధీనంలో ఉన్న పాఠశాలలలోనూ: ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలలోను పని చేస్తున్న ఆంధ్ర ప్రాంత ఉపాధ్యాయులు 734 మందిని తెలంగాణా నుంచి ఆంధ్రకు బదిలీ చేశామని, 286 గురిని బదిలీ చేయవలసిందిగా ఉత్తర్వులు జారీ అయినాయని, శిక్షణ పొందకుండా ఉన్న సుమారు 220 మందిని శిక్షణ కోసం పంపించి, అటు పిమ్మట బదిలీ చేయడం జరుగుతుందని విద్యామంత్రి చెప్పారు.

---:o:---

పత్తి [illegible] విద్యుత్ సబ్ స్టేషన్

కాకినాడ, సెప్టెంబరు 11: శాసనసభ్యులు శ్రీ ఎం. వి. రామారావు విజ్ఞప్తిపై ప్రతిపాదులో 33 II కె.వి. సబ్‌స్టేషన్‌ను 2X 500 కె.వి.ఎ ట్రాన్స్‌ఫార్మర్లతో మంజూరు జరుగు చేశారు. సెప్టెంబరు నుంచి ప్రతిపాదుకు 33 కె. వి లైను మంజూరు చేశారు ఈ ఆర్థిక సంవత్సరంలోగా యీ పనులు ఎదవ వలసిందిగా రామచంద్రపురం మూవరింగ్ మెండింగ్ యింజనీర్ (ఆపరేషన్స్)కు ఉత్తర్వులు జారీ చేశారు.

ఆటలాడే పిల్లలకు అధిక శక్తి అత్యావసరము!

పిల్లలు ఆరోగ్యంగా పెరుగుటకు లాక్టోవిటా ఉత్తమమైన పానీయము. పిల్లలు, పెద్దలు అందరు త్రాగవచ్చును. విటమిన్లు, ప్రోటీనులు నిండియున్నవి.

లాక్టోవిటా

— ఉదయము మరియు సాయంత్రములందు త్రాగండి.

పైటలోన్ రిసర్చ్ ఇన్‌స్టిట్యూట్ ప్రైవేట్ లి., మద్రాసు-21.

తెలుగు ప్రజల కొక చక్కని కానుక!

ఇండ్ల పై కప్పు విభిన్నమైన

కొత్తరకం రేకులు

తేలికైనవి-పగలనివి-విస్తృతోపయోగపడి వాతావరణాన్ని తట్టుకోగలిగినవి

చ. అ. 0/40 మాత్రమే!

(పన్నులు అదనం)

మెక్సికోలోని టెకడన్ మాంటెర్రి వారి సాంకేతిక సహకారముతో భారతదేశంలో ప్రప్రథమంగా తయారు చేయబడి ప్రప్రథమంగా అమ్మకమునకు ఈ క్రింది వారి వద్ద సిద్ధముగా మన్నుతో తెలుపుటకు సంతోషిస్తున్నాము.

—: డిస్ట్రిబ్యూటర్స్ :—

బాలాజీ అండ్ కంపెనీ,

పెద్దిశెట్ల వారి వీధి – గవర్నరుపేట – విజయవాడ-2.

Grams: BALAJ Phone: 4979

—: తయారీదారులు :—

లైట్ రూఫింగ్స్ లిమిటెడ్,

9, విక్టర్ వాల్స్ అవెన్యూ [ఈస్ట్] – మైలాపూర్ – మద్రాసు-4.

రాష్ట్రంలో పాలఉత్పత్తి, సరఫరాల అభివృద్ధికి ప్రభుత్వ కార్యక్రమం

శాసనసభలో పశుపోష పద్దును ప్రతిపాదిస్తూ మంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 12: వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం నిన్న శాసనసభలో పశుపోషణశాఖ పద్దులను ప్రతిపాదిస్తూ, రాష్ట్రంలో పాడిపరిశ్రమాభివృద్ధికి 69—70 లో 60 లక్షలు ఖర్చు కాగలదని, అంత మొత్తాన్ని ఖర్చు చేయడానికి తగినట్లు యంత్రాంగాన్ని ఆయత్తం చేయడం జరిగిందని చెప్పారు. వారు తమ ప్రసంగంలో ఇలా వివరించారు

గ్రామీణ ఆర్థిక స్థితిగతులను పాడి పరిశ్రమ మెరుగు పర్చగలదని జాతీయ పాడి పరిశ్రమాభివృద్ధి మండలి గుర్తించి ముఖ్యమైన నగరాలలో పాడి పరిశ్రమల పై గల ఒత్తిడిని క్రమంగా తగ్గించి గ్రామీణ ప్రాంతాల్లో పాల ఉత్పత్తిని ఎక్కువచేసేందుకై ఆశాజనకమైన పథకం ఒకదానిని అమలుజేయ రూపొందించడం జరిగింది. మూడు కోట్ల రూపాయల ఈ ప్రణాళికలో పాల్గొనవలసిందిగా మన రాష్ట్రాన్ని కూడా కోరడం జరిగింది. పశుగణాభివృద్ధి పశువుల దాన మిశ్రమ కర్మాగారాలు, పాల శీతల కేంద్రాలు (చిల్లింగు) కూలింగు కేంద్రాలు (బల్క్ కూలరు) అనేవన్నీ వాటిని నెలకొల్పడం మార్కెటు చేయడానికి (క్రయ విక్రయ వసతులకు) పిల్లల సహకార డేరీలు మొదలైనవాటి నిమిత్తం రాష్ట్రంలో పై పథకం క్రింద వ్యయము సుమారు రూ. 3.5 కోట్ల వరకు ఉంటుంది. ఈ పథకం అటు పెద్ద పెద్ద పాడి పరిశ్రమదారులకూ ఇటు విస్తరారు రైతులకూ, యితర వృత్తులవారికి వివరకు వ్యవసాయ కూలీలకు కూడా అమిత ప్రయోజనకారిగా ఉంటున్నది. ఈ పథకానికి సంబంధించిన ఇతర వివరాలు జాతీయ పాడి పరిశ్రమాభివృద్ధి మండలివద్ద లభించగలవు.

ఇప్పుడు వ్యాపార బ్యాంకులు కూడా రైతులకు పాడి పశువులు కొనడానికి అప్పులిస్తూ పాడి పరిశ్రమ అభివృద్ధికి తోడ్పడడానికి ముందుకు వస్తున్నాయి. వ్యవసాయదారులు ముఖ్యంగా మెట్ట ప్రాంతాలలో వున్నరైతులు కూలీలు తక్కువ ఆదాయం గల ఇతరకుటుంబీకులు పాడి పశువులను పెంచి తద్వారా ఈ పథకం ప్రయోజనాలను తమకు అందుబాటు చేసుకోగలరని ఆశించబడుతున్నది. ఈ పథకం మధ్యరకం పశుపర్తకుల దగాకోరుతనాలు నుండి ప్రజలను కాపాడుతుందని పాలు ఇవ్వవచ్చు. ఇది పాల పరిశ్రమ దారులకు అమ్మకందారులకు కూడా ప్రయోజనకరమని చెప్పవచ్చు.

ప్రణాళికా పథకాలు

రాష్ట్ర ప్రభుత్వం బడ్జెటులో రూ. 5.5 లక్షలు కేటాయించింది. యిది గాక ప్రత్యేకంగా అభివృద్ధి పథకాల నిమిత్తం ఇవ్వడ రూ 5.00 లక్షల వరకు 60 లక్షలు కేటాయించ జరిగింది. ఈ రూ. 60.00 లక్షలకు రూపొందించిన పథకాల వారీగా కేటాయింపు దిగువ విధంగా ఉంది. యింతే గాక తెలంగాణా కోసం యింకో 3—4 లక్షలు యిచ్చారున్నారు.

1968—69 సంవత్సరంలో ప్రణాళిక ఖర్చు క్రింద రూ. 54.13 లక్షలు విడుదలయినవి. అయితే నిరంతరం కొనసాగుతున్న ఖర్చు క్రింద (32.93 లక్షల రూపాయలు) 1969-70 సంవత్సరంలో రూ. 60.00 లక్షలు అని చేసి విధంగా యంత్రాంగాన్ని ఆయత్తం చేయడం జరిగింది.

పాల సరఫరా నిర్వహణను సంబంధించి 1968—69 సంవత్సరంలో అన్ని పాల కేంద్రాలు [illegible] 61,000 లీటర్లు [illegible] జరిగింది. ప్రస్తుత సంవత్సరంలో నిజాలు వాయిదా పాలపొడి ఫ్యాక్టరీని ప్రారంభించి నప్పటి భిన్నమైన, ఈ పాల సరఫరా నిర్వహణ దాదాపు ఒక లక్ష లీటర్లకు పెరగవచ్చు. అలాగే గత 1969 సెప్టెంబరు— అక్టోబరులలో మరో రెండు పాల కేంద్రాలు ఏర్పాటు చేయబడుతాయి. రాజమండ్రిలోని పాడి కేంద్రాలు పని ప్రారంభిస్తాయి. తెలంగాణాలో ప్రత్యేక అభివృద్ధి పథకాల క్రింద భువనగిరిలో యిదివరకే దాదాపు 7,000 నుండి 8,000 లీటర్ల పాలను నిర్వహిస్తున్న పాల కూలింగు కేంద్రాన్ని అన్ని పాలగుల గల శీతల కేంద్రముగా మార్చడం జరుగుతుంది. ఆలేరు, చిట్యాలలో బల్క్ కూలర్స్ ఏర్పాటు చేయబడుతాయి. తద్వారా నల్గొండ జిల్లాకు పాల సేకరణ ప్రాంతాన్ని విస్తరించడం జరుగుతుంది.

1969-70 సంవత్సర కార్యక్రమం

1969—70 సంవత్సరంలో హైదరాబాదు పాడి కేంద్రము, ప్రధాన రోడ్లు, రోడ్లు, నీటి సరఫరా, గిడ్డంగుల అభివృద్ధి అవసరమైన పనులు, యంత్రసామగ్రి, పశువులు, పశుగ్రాసం నిర్వహణ వంటి పనుల నిమిత్తం రూ.5.50 లక్షలు కేటాయించారు. హైదరాబాదు పాడి కేంద్రాన్ని పటిష్టం చేయడానికి రూ. 3.00 లక్షలు కేటాయించడం జరిగింది. హైదరాబాదు పాడి క్షేత్రానికి రెండు బార్న్‌లు, కొత్త బార్న్ నిర్మించి, పశువులకు అవసరమైన నీటి సదుపాయం కల్పించడానికి రూ. 3.00 లక్షలు కేటాయించారు. మిగతా లక్ష రూపాయలు పనులు పూర్తి చేయడానికి ఉపయోగిస్తారు. ప్రస్తుత సంవత్సరంలో పాల సేకరణ 60,000 లీటర్లు [illegible] హైదరాబాదు పాల సేకరణ ప్రాంతంలో నిత్య ఉత్పత్తి సాధించాలని ప్రతిపాదించారు. హైదరాబాదు ప్రాంతంలో 70 పాల సేకరణ కేంద్రాలు ఉన్నాయి. ఈ కేంద్ర ఉపకరణాలు [illegible] కేంద్రాలలో పనిచేయడం పాల ఆధారిత పరిశ్రమలలో శిక్షణనిస్తారు. ఈ సంవత్సర కాలంలో ఎక్కువ మార్గాలను విస్తరించి హైదరాబాదు పాడి క్షేత్రం గ్రామీణ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి [illegible] పని చేస్తున్న పాల సేకరణ కేంద్రాలు అభివృద్ధి చేయడంతో ప్రాంతాల వివరాలను ఈ వ్యాపారికి అతనికి అప్పగించిన మ్యాప్‌లో చూపబడినాయి. దీనికి తోడు నర్సిడి పాలరంగానికి కార్యక్రమం, పాఠశాల విద్యార్థులకు ఉచిత మధ్యాహ్న భోజన కార్యక్రమాలను త్వరలోనే ప్రారంభించనున్నారు. ఇందుకు సంబంధించిన ప్రాథమిక చర్యలు తీసుకోబడుతున్నాయి.

మహారాష్ట్రలో 30 మంది మృతి

ఔరంగాబాద్, సెప్టెంబర్ 12: మరాఠ్వాడాలోనూ, పశ్చిమ మహారాష్ట్రలోనూ కుంభవృష్టి వల్ల, వరదల వల్ల ఏర్పడిన పరిస్థితి కొంత మెరుగుపడినప్పటికీ, ఇక్కడకు సుమారు 48 కిలోమీటర్ల దూరంలోని పైఠన్ వద్ద గోదావరి నది వరద మట్టం బాగా పెరిగినట్లు అధికారిక వార్తలు అందాయి.

పైఠన్ పట్టణంలో వరదనీరు చొచ్చుకుని

మరియు 7 సార్లు న్యూయార్కుకు

ఎయిర్-ఇండియా

ఓ.ఎ.సి.సి మరియు వ్యాంగార్డ్‌వారి పొత్తుతో

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు

టెండరు నోటీసు

ఈ క్రింద తెలిపిన పనులకు నిర్ణీత షెడ్యూలులో పేర్కొనబడిన 25—9—69 తేదీ మధ్యాహ్నం 3—00 గంటల వరకు మూవరింగ్ మెండింగ్ ఇంజనీర్, అపరేషన్ సర్కిల్, కాకినాడ వారికి కోటేషన్లు అందుతాయి.

టెండరు షెడ్యూళ్లు 15—9—1969 నాటి అమ్మకమునకు లభించును.

క్రమ సం.	టెండరు నెం.	పని వివరము	కాంట్రాక్టు తరలో	సుమారు విలువ	రూపాయలు	టెండరు డాక్యుమెంటు ఖరీదు
				రు.	రు.	రు. పై
1.	3/69—70	బొమ్మూరు పి. పి. పి. పోల్సు మెంటరు పద్దతుల శంకర పరిధిలో చేయుట, లోడింగ్, అన్‌లోడింగ్ పరికరాలు కుప్పలు పేర్చుటలోనే.	కె—2	44220	1110	3—09
2.	4/69—70	బొమ్మూరు పి. పి. పి. పోల్సు మెంటరు పద్దతుల నది ఇసుకను పరిధిలో చేయుట. లోడింగ్ అన్‌లోడింగ్, కుప్పలు పేర్చుట.	కె—2	5120	130	3—09

టెండరు డాక్యుమెంట్లు ఆఫీసులు డిప్ అప్రెంటిస్, ఎక్సిక్యూటివ్, రాజమండ్రి వారిచే, రాజమండ్రిలోని స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియాలోగాని లేక మరియు పేర్కొన్న బ్యాంకులోగాని చెల్లించబడినట్లుగా ప్రదర్శన రసీదులను చూపి వీరి దగ్గర కొనడం ద్వారానే లేదా టెండరు డాక్యుమెంటు ఆఫీసులు డిప్ అప్రెంటిస్, ఎక్సిక్యూటివ్, రాజమండ్రి వారికి 23—9—1969 తేదీ సా. 3 గంటలలోగా చేరేలాగాని లేదా మనీఆర్డరు ద్వారాగాని చెప్పండి, టెండరు డాక్యుమెంట్లను మూవరింగ్ మెండింగ్ ఇంజనీరు వారి కార్యాలయము, అపరేషన్ సర్కిల్, రాజమండ్రి వారినుంచి పొందవలెను.

టెండర్లు 25—9—1969 తేదీ సా. 4 గంటలకు బహిరంగపర్చి టెండరర్లు సమక్షములో తెరవబడును.

టెండరు పెట్టు పేస్టులో పేపేసినప్పుడు అని చేరుటలో జరుగు జాప్యమునకు లేదా వాటికి పరిధిదాటకు ఏలాంటి పన్నునకు ఈ డిపార్టుమెంటు బాధ్యత వహించదు.

టెండరు డాక్యుమెంట్లు ఖరీదు ఎట్టి పరిస్థితులలో తిరిగి చెల్లించబడదు.

టెండరుతోపాటు రూపాయలు పూర్తి విలువకు డిమాండు డ్రాఫ్ట్ అయితే పంపకుండా లేక రూపాయలు బదులిస్తే సమయము టెండర్లు ఆలస్యమైనట్లయితే పూర్తిగా కుదుర్చు పరిధిలో టెండర్లు పిస్తే పరిగణించబడదు.

పేర్కొనుము పొందిన టెండరులు అగ్రిమెంటు వ్రాసుకోబడుటకుగాను రు. 2—30 లకు స్టాంపు డ్యూటీ కింద చెల్లించవలెను.

ఏ కారణము తెలుపకుండాను నిమిత్తము లేకుండా ఏ టెండరునుగాని లేక అన్నింటిని నిరాకరించుహక్కు ఈ క్రింది సంతకపుదారునికే రిజర్వు చేయబడినది.

(సం) సి హెచ్ రామారావు,
మూవరింగ్ మెండింగ్ ఇంజనీర్.

గంటల పంచాంగం

శ్రీ విశ్వావసు సం. భాద్రపద శు. విదియ 1969 సం. సెప్టెంబర్ 13 శనివారం సూ. దయం : రా. 2.16, హస్త తె. 5.40, వర్జ్యం : మ. 1.3 మొదలు 3.18 వరకు.

1969 సం. సెప్టెంబరు 14 ఆదివారం ఆది. తదియ : రా 1.59, చిత్ర : పూర్తి వర్జ్యం : మ. 1.53 మొదలు 3.30 వరకు.

ఆంధ్రపత్రిక

ఒకేచోట మీ అభిరుచిని తీర్చే అనేకానేక అంశాలు ఈ పేపరులోనే దొరుకుతాయి. మీ పిల్లలకు మీ పేపరుకూడా చదవడం అలవాటు చేయండి.

పత్రికాధిపతి : కె. రామచంద్రమూర్తి
(మహాభారతము)

శ్రీ విశ్వావసు సం. భాద్రపద శు. విదియ శనివారం

చౌ ఎన్ లై - కోసిగిన్ సమావేశం

—:o:—

చైనాప్రధాని శ్రీ చౌ ఎన్ లై, రష్యా ప్రధాని శ్రీ అలెక్సీ కోసిగిన్‌లు కలుసుకున్నారు. ఈ సమావేశం చైనాలో పెకింగ్ విమానాశ్రయంలో జరిగింది. రష్యా తరఫున ప్రధాని శ్రీ కోసిగిన్‌తో పాటు, రష్యా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి ఆలో ఒకరైన శ్రీ కాన్‌స్టాన్ టైన్ కటుషేవ్‌కూడా ఈ మంతనాలలో పాల్గొన్నారు. ఈ మంతనాలు నిర్మొగమాటంగా జరిగాయని చెప్పబడుతున్నది.

రష్యా, చైనాల మధ్య నడుస్తూ ఉన్న వివాదాన్ని చూస్తూ వున్న ఎవరికైనా ఈ సమావేశంజరగడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. ఇప్పుడు ఈ సమావేశంపై ఆయా దేశాలలో జరుగుతున్న వ్యాఖ్యానాలను చూచినట్లయితే, ఆ ఆశ్చర్యం యొక్క స్వరూపము, లోతు కొంతవరకు అర్థం అవుతాయి. అయితే, అందరూ గూడా ఈ సమావేశం జరగడం అన్నదే పెద్ద విశేషంగాను, అంతర్జాతీయ రాజకీయాలలో ఒక ప్రధాన ఘట్టంగాను పేర్కొంటూ ఉండటం ఇప్పుడు గమనించతగి ఉంది.

నిజంగా ఇది అటువంటి సమావేశము. ఎందుచేతనంటే ఇది ఇటు చైనాలో, అటు రష్యాలో పస్తూ ఉన్న మార్పులకు చిహ్నమా అని అనుకోనడానికి తావును కల్పిస్తున్నది. చైనా తరఫున ఈ మంతనాలలో శ్రీ చౌ-ఎన్-లై ప్రభృతులు కొందరు, రష్యా తరఫున శ్రీ కోసిగిన్‌తో శ్రీ కటుషేవ్ పాల్గొనడంలో ఏమన్నా విశేషమున్నదేమో కూడా ఆలోచించవలసి ఉంది. ఇది చాలా ప్రధానమైన సమావేశం అయితే, సోవియెట్ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ బ్రెజ్నేవ్ ఇందులో ఎందుకు పాల్గొనలేదు అన్న ప్రశ్నకు ఇక్కడ సమాధానం దొరకడం లేదు. ఇటీవల రుమేనియాలో ఆ దేశం కమ్యూనిస్టు పార్టీ మహాసభలు జరిగినప్పుడు అప్పటికి కూడా శ్రీ కటుషేవ్ వెళ్ళారు. ఇందులో ఏమన్నా కొత్త అర్థం ఉన్నదా? లేక ఈ సమావేశం ఈ రెండు రాజ్యాల మధ్యను తగాదాల పరిష్కారానికి దారి అభినాయక సభకు దారి తీసేందుకు - సు మార్గం చేసేందుకు సంకేతిస్తుందనుకోవాలా?

ఏమైనా ఈ వ్యవహారంలో బ్రెజ్నేవ్ సిద్ధాంతాల కొంత వెనక్కి నెట్టబడినట్లే తోస్తుంది. ఇది చైనా - రష్యాల మధ్య యుద్ధం రాకుండా ఉభయుపక్షాలు చేసుకొంటున్న చివరి ప్రయత్నం అని పరిశీలకులు కొందరు భావిస్తున్నారు. అదీ కావచ్చు. లేక ఈ ఉభయ దేశాల మధ్యను నూతన సంబంధాలకు ఇదితిరిగి అంకురార్పణం కావచ్చునని మరికొందరు భావిస్తున్నారు. అదీ కావచ్చు. ఏమైనా కాలక్రమం మీదగాని ఇది తేలదు.

ఇంతవరకు చైనాపట్ల సోవియెట్ రష్యా అనుసరిస్తున్న విధానాలను-ఒక్క చైనా విషయంలోనే కాదు, ఇతర కమ్యూనిస్టు దేశాలపట్ల అనుసరిస్తున్న విధానాలను కూడా - చాలా కమ్యూనిస్టు దేశాలు పార్టీలు హర్షించడం లేదు. ముఖ్యంగా చెకోస్లోవేకియాపై రష్యా దండయాత్ర జరుపబడిన దగ్గరనుంచీ ఒక విధమైన అంతరంగ శోధనం కమ్యూనిస్టు రాజ్యాలలో, పార్టీలలో బయలుదేరింది. చైనాకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీలను, దేశాలను మోహరించడానికిగాను రష్యా చేసిన ప్రయత్నం కొనసాగి రాలేదు. ఆ తర్వాత నుంచి చైనా - రష్యాల మధ్య వివాదం క్రొత్త దశలో పడింది. సరిహద్దు పోరాటాలు అధికం అయాయి. చైనాను హద్దుల్లో పెట్టడానికి "నివారణ యుద్ధాన్ని" రష్యా కొనసాగించవచ్చునన్న వదంతులు గూడా పుట్టాయి.

ఈ పరిస్థితులు ఇట్లా ఉన్న సందర్భంలో చైనాతో సన్నిహితత్వానికి అమెరికా కొంత ప్రయత్నం ప్రారంభించింది. చైనావట్ల అమెరికా విధానంలో పూర్వపుకన్నా ఎంతో మార్పు వచ్చింది. రుమేనియాలో అధ్యక్షుడు శ్రీ నిక్సన్ ఇచ్చి ఉన్న "వంతెనల నిర్మాణం" ప్రసంగం ఒక్క తూర్పు ఐరోపా దేశాలను ఉద్దేశించి ఇచ్చిందేఅనుకోరాదు. అంతకన్నా, దాని వ్యాప్తి ఎక్కువగా ఉన్నట్లే చెప్పవచ్చు.

దీనికి తోడు వియత్నాంలో డా. హోచిమిన్ మరణించారు. ఆయన తన వీలునామాలో చైనా రష్యాల మధ్య తగాదానిగురించి విచారించి, వారిమధ్యసయోధ్య అవసరమని తేల్చిచెప్పారు. హనోయ్‌లో డా. హో అంత్యక్రియల తర్వాత ఇప్పుడు చౌ-ఎన్-లై, కోసిగిన్‌ల సమావేశం జరగడం అందువల్లనే గమనించవలసిన విషయం అవుతున్నది.

ఏమైనా ప్రపంచంలో కొన్ని కొన్ని దేశాలు చైనా, రష్యాల మధ్య వివాదం శాశ్వత లక్షణం కలిగినదంటే పద్ధతిలో తమ తమ విదేశాంగ విధానాలను నిర్ణయించుకోవడం అంటూ జరుగుతూ వస్తున్నది. అది కొంతవరకు సజావైన పద్ధతి అయినా కావచ్చు. కాని అదే అతి ప్రధానమైన ప్రాతిపదికగా పెట్టుకొని, స్వప్రయోజనాల సంగతి పట్టించుకోకుండా విధానాలను నిర్ణయించుకొంటూ ఉండే దేశాలు, ఇప్పుడు ఇక కొంచెం కళ్లు తెరచి ఏది ఏమిటో తెలుసుకొని వ్యవహరించవలసిన అవసరం గోచరిస్తున్నది.

పశ్చిమాసియాలో శాంతి పరిశీలనలు

ఈజిప్ట్, అరబ్‌లకు అమెరికా హెచ్చరిక

వాషింగ్టన్, సెప్టెంబరు 12: పశ్చిమాసియాలో పోరాటవిరమణకు ఉల్లంఘనలు కలిగి తమ్మటాలాలు నిర్మించుకుపోయింది అంటే దేశాలకు, ఇజ్రాయిల్‌కు అమెరికా హెచ్చరించింది.

గత కొన్ని రోజులుగా జరుగుతున్న సంఘటనలను దృష్టిలో పెట్టుకుని అమెరికా ప్రభుత్వం తన అభిప్రాయాలను ఉభయ పక్షాలకు తెలియజేసినట్లు అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకరు విన్న ఇక్కడ చెప్పారు.

ఈజిప్టు, ఈజిప్టు సరిహద్దులలో పరిస్థితి రోజురోజుకు ఉద్రిక్తమవుతున్నదని, దాడులు, ఎదురుదాడులు పరిధిని తీవ్రంగా సంభవించే అవకాశం కలదని, ఇరువర్గాల వారు హెచ్చు బలాన్ని వినియోగించవచ్చునని కైరోలో అధికారవర్గాలవారు భావిస్తున్నారు.

ఇజ్రేల్ చర్యలు : 'ప్రావ్దా' విమర్శ

మాస్కో, సెప్టెంబరు 12 : గత మంగళవారంనాడు ఈజిప్టుపై ఇజ్రేల్ దాడి జరపడం ద్వారా పశ్చిమాసియా సమస్యకు ఆటంకం కలిగించినట్లయింది అని ఇజ్రేల్ చర్యలను అమెరికాలోని సోవియెట్ కమ్యూనిస్టు పార్టీ పత్రిక 'ప్రావ్దా' విమర్శించింది.

ఇజ్రేలీ సామ్రాజ్యవాద దురాక్రమణను అరికట్టడానికి తక్షణ చర్యలు తీసుకోవడం అవసరమని 'ప్రావ్దా' హెచ్చరించింది

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో అఖిల భారత వ్యవసాయ పశువుల్లో పాల్గొన్న పశ్చిమ మంత్రులు రాయిలులు మొదలగువారు, పి. వి. ఎన్. రెడ్డి మొదలగువారు.

ప్రవేటు కాలేజీలు చేతిలో పెట్టేలా చేయడం వ్యవసాయ క్షేత్రాలు

రాష్ట్ర ఆహారమంత్రి పి.యు. షణ్ముగం సూచన

మద్రాస్, సెప్టెంబరు 12 : అఖిల భారత వ్యవసాయ పశువులను ప్రదర్శించే సంస్థ ప్రతినిధులు సంస్థ ప్రతినిధులు సోమవారం ఈ నెల్లూరి శ్రీ షణ్ముగం మద్రాసులో సమావేశమయ్యారు.

ప్రభుత్వాన్నికి చెందిన నిలయాలు, భూమిలో పశువుల్ని వ్యవసాయ క్షేత్రాలను ప్రవేటు కాలేజీలకు అప్పగించాలని ఆయన సూచించారు. అఖిల భారత వ్యవసాయ పశువుల సంస్థ కార్యదర్శి శ్రీ ఎ. ఎస్. ఎ. మంత్రులు మొదలైన మంత్రిమండలి సమావేశానికి అధ్యక్షత వహించిన పంచాయితీ మంత్రి శ్రీ అవుకడేర్ కుట్టిపరాకు లేఖలు వ్రాస్తూ, అజెండాలో లేనందువల్ల శ్రీ నాయర్ చేసిన ప్రసంగాన్ని మినిట్స్‌లో రికార్డు చేయరాదని, ఇలా రికార్డు చేయడం తమకు అభ్యంతరకరమని పేర్కొన్నారు.

మినిట్స్‌లో శ్రీ నాయర్ ప్రసంగాన్ని తొలగించాలని పై అయిదుగురు మంత్రులు కోరారు.

మంత్రివర్గ సమావేశంలో ఏకబిగిన నిర్ణయాలను మాత్రమే మినిట్స్‌లో నమోదు కావించాలని, అంతేకాక సభ్యులు ప్రస్తావించిన సమస్యలను నమోదు చేయకూడదని వారు వాదించారు.

అవినీతి ఆరోపణ కమిటీ మంత్రివర్గ సమావేశంలో! వచ్చినందువల్ల ఈ 17వ మంత్రివర్గం సమావేశంలో మొదట అంతకంగా ఆరోపణల గురించి ప్రస్తావించవచ్చునని విమర్శనాత్మక కమ్యూనిస్టు ఆర్. ఎస్. పి. సి. యూనిటీ అరయోసంబే సమ్మేళనంలో వ్యాపారం చేసేవారు ఆదాయ వ్యవసాయ క్షేత్రాలను వ్యక్తిగతంగా తీసుకున్నవారు వారిసొంతలో అధ్యక్షుడు సి. వ్యవసాయ పశువులపై పీటా ఇండియా బోర్డు వారు ఏర్పాటు చేసిన గోడ్డిలో అఖిల నాథ్ వ్యవసాయమంత్రి శ్రీ పి. యు. షణ్ముగం సూచించారు.

దక్షిణభారత పెంపుడు పశువుల్ని ప్రదర్శించే ప్రాంతాలు ఇవి ఆయన పీటా ఇండియా కమిటీకి సూచించారు. అఖిల వ్యవసాయ పశువుల సంస్థ కార్యదర్శి ఎ. ఎస్. ఎ. మంత్రులు ప్రభుత్వ పశువులను పాలకుల్ని ప్రదర్శించే క్షేత్రాలుగా ఉపయోగించాలని పంచాయితీ మంత్రి సూచించారు.

వ్యవసాయశాఖామంత్రి శ్రీ కె. కె. నాయర్ మాట్లాడుతూ, పశువుల ప్రదర్శనలు చేయడం రైతులకు ప్రయోజనాన్ని అట్టిపెట్టడం ఉత్పత్తిదారులకు ప్రోత్సాహాన్నిచ్చడం ద్వారా పీటా లాంటి కమిటీలు ఎంత తీవ్రమైనవో తెల్పారు.

అర్థికమంత్రి శ్రీ కె. ఎ. మణిలాల్ మాట్లాడుతూ నివారణ చర్యలకన్న నిరోధం మంచిదని అందువల్ల సభ్యులందరూ కార్యక్రమం చాలా అవసరమని తెల్పారు.

ప్రారంభంలో పీటా, క్రిమిసంహారక మందులు తయారీదారులు శ్రీ మహేంద్రి మంత్రి తమ ప్రతినిధులను పరిచయం తెల్పారు.

వ్యవసాయం అభివృద్ధిని అధునిక శాస్త్ర పరిశోధనలు చేసిన పేదరిక వ్యవసాయం అంతా గుర్తించింది. అతిగోల్పవిత్తిని అభివృద్ధిచేసి కొనడానికి మన దేశం ఎంత కృషి చేస్తున్నది. అత్యధికంగా దిగుమతులు అవసరం క్రమంగా తగ్గుతూ వర్షపాత సంవత్సరానికి తప్పక మరియాన్ల ఆహారధాన్యాలకు పెరిగింది. ఇది గమనించదగినదే. ఇంటివద్ద పెరిగే కూరగాయలు, భారతీయుల్ని పోషణకు అధిక పెట్టుబడులను అరంభించడానికి మనం

అడవులపై రాబడి అభివృద్ధికి కృషి

శాసనసభలో మంత్రి వివరణ: అడవులు, వ్యవసాయం పద్దులకు ఆమోదం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబర్ 12:

రాష్ట్ర శాసనసభ నేడు వ్యవసాయ, పశుగణాభివృద్ధి శాఖలు, వ్యవసాయ క్రియ విక్రియం గిడ్డంగులు, వ్యవసాయికి పారిశ్రామిక వ్యవస్థ, అడవులు, మత్స్య పరిశ్రమల శాఖల వ్యయానికి ఆమోదం తెలిపారు.

వ్యవసాయ మంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం చర్చలకు సమాధానం అరగంటలో ముగించాలని సభాపతి ఆదేశించినా, అర్థగంటకు ఉన్న వారు త్వరలో ముగించడంలేదని ఎదేచదే హెచ్చరించినా తమది చాలా ప్రధాన మయిన శాఖ అయినందువల్ల తమకు హెచ్చు వ్యవధి కావాలని, దాదాపు 80 నిముషాలు ఆయన తీసుకున్నారు.

అడవుల శాఖా మంత్రి శ్రీ రాజా సాగి సూర్యనారాయణరాజు మా మంత్రులు, మా ప్రభుత్వం అని అన్నప్పుడు ఎవరో అభ్యంతరం చెప్పగా సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి వారు రాజులు గనుక ఆ విధంగా వారికి మాట్లాడడం అలవాటని చమత్కరించారు.

అడవులలో మేకలు తప్ప మిగతా పశువులు ఉచితంగా మేయడానికి ప్రభుత్వం ఉత్తర్వు చేసిందని మంత్రి శ్రీ సాగి సూర్యనారాయణరాజు చెప్పగా ఏది ఆ ఉత్తర్వు చూపించండి అని శ్రీ వావిలాల అన్నారు. ఇప్పుడు ఆడిగితే నేను ఎక్కడి నుంచి తెచ్చి యిస్తాను ? తరువాత చూపిస్తాను అని సభ్యులు నవ్వుతుండగా మంత్రి చెప్పారు. ఈ లోపల సభాపతి ఆ ఉత్తర్వును చదువగా మంత్రి శ్రీ సూర్యనారాయణరాజు ఉత్తర్వులు అందరికీ పంపిస్తారుగానా శాసన సభ్యులు ఎవరూ చదువరని కొందరు నవ్వుతుండగా అన్నారు. అయితే ఈ మాటకు శ్రీ వావిలాల ఆక్షేపణ చెప్పారు.

ప్రభుత్వ ఉత్తర్వులు అన్నీ శాసనసభ్యులకు రావనీ, అందువల్ల మంత్రిగారు ఆ మాటను ఉపసంహరించుకోవాలని శ్రీ వావిలాల అన్నారు. మంత్రిగారికి బడ్జెట్ చర్చకు సమాధానం చెప్పడం ఇదే కొత్త కనుక ఏదో పొరపాటు అన్నారులెండి అని సభాపతి సర్దారు. అయితే ప్రతిపక్ష నాయకులు శ్రీ గౌతు లచ్చన్న మంత్రిగారు స్పష్టంగా అలా అంటుంటే సర్దుబాటు ఎందుకని అన్నారు. తెలిసినవారు తెలియని వారిలాగా మాట్లాడితే కష్టమని మంత్రి అన్నారు. మంత్రిది పొరపాటు అని సభాపతి అన్నప్పుడు మరి ఇప్పుడు ఆ పొరపాటు మంత్రిదా ? సభాపతిదా ? మరేదో చూడాలని శ్రీ లచ్చన్న గుచ్చి గుచ్చి అడిగారు. దానికి సమాధానంగా సభాపతి 'వారిని అంత గట్టిగా పట్టించు కోనవసరం లేదు. పొరపాటు వారు సమాధానం చెప్పడం ఇదే మొదలు'' అన్నారు. ఆనడమేగాక మంత్రి వైపు చూచి ''అయ్యా ఆనవసరమైన తర్కాలలోకి దిగి తగాదా కొనితెచ్చుకోకండి దయఉంచి'' అని హితవు యిచ్చారు. సభ్యులు నవ్వుల మధ్య అది అంతతో ఆగలేదు.

''అయ్యా తమ కెంతో కృతజ్ఞుణ్ణి అని మంత్రి అన్నప్పుడు సభ్యులు మళ్లీ విరగబడి నవ్వారు. అడవుల శాఖా మంత్రి శ్రీ రాజా సాగి సూర్యనారాయణరాజు రాష్ట్రంలో మూడో వంతు విస్తీర్ణంలో అడవులు ఉండాలని, అడవుల పెంపకానికి అడవుల నుంచి ఆదాయాన్ని పెంచడానికి ప్రభుత్వం చర్య తీసుకుంటోందన్నారు. అడవులలో ఉండే కొండజాతులు అయిదు వది కుటుంబాలవారు. ఒక్కొక్కచోట చేరి సాగుపేరిట అడవులను కొట్టి వేయుట మానివేయాలని పందేనికుటుంబాలు ఒకచోట చేర్చడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందని, దానికి సభ్యులు తోడ్పడవలసిందని విన్నవించారు. అయిదు వేల ఎకరాలలోకాఫీ తోటల పెంపకానికి అనుమతించాలనుకుంటే 15 వేల ఎకరాల వరకు దరఖాస్తులు వచ్చాయని 'ఈ విషయమై మా మంత్రిమండలి ఆలోచిస్తారని శ్రీసూర్యనారాయణ రాజు అన్నారు. అదేమిటి ఆయన మంత్రిగా ఉండి మా మంత్రులు అంటారేమిటని ఒకసభ్యుడు అనగా శ్రీసూర్యనారాయణరాజు నేను మంత్రివర్గ హోదాగల మంత్రిని కాదు. సహాయ మంత్రిని మాత్రమే అని గమనించాలని కోరారు. మంత్రివర్గం అంటే ఏమిటని ఒకరు అడిగారు. శ్రీసూర్యనారాయణరాజు మా ప్రభుత్వం అన్నారు. మా ప్రభుత్వం అంటారేమిటని ఒకరు అడ్డేపించగా సభాపతి వారు రాజులు కదా, అలా మాట్లాడడం వారికి అలవాటు అన్నారు. ఇక అడవులలో ఉన్న రక్తచందనం నేలం చేయబడుతుందని, అక్రమాలు ఏమీ జరగవని మంత్రి హామీ యిచ్చారు. అడవులలో ఉండే కాపలా వారికి ఎక్కువ జీతాలు యిచ్చే విషయం కూడా త్వరలోనే తేలిపోతుందని మంత్రి తెలిపారు.

రైతులకు సమృద్ధిగా ఎరువులు

(1 వ పేజీ తరువాయి)

సోత్తమరావు వివరించారు. గౌరవ సభ్యుడు దీర్ఘకాలిక ప్రణాళికనుగూర్చి మాట్లాడుతున్నారని సరే అదీమంచిదేనని అన్నారు.

పిండి పాలు

వచ్చిన పాలు చాలడంలేదు గనుక పిండి నీళ్లు కలిపి పాలుసరఫరా చేస్తున్నారు గనుక మామూలు పాల వ్యాపారస్తులపై కట్టిపాలు సరఫరా చేసినందుకు నేరం ఆరోపించి దండించినట్లు ప్రభుత్వంపై కూడా చర్య తీసుకుంటారా అని ప్రతిపక్ష నాయకులు శ్రీ గౌతు లచ్చన్న అనగా పాలు పరిశోధన చేసుకోవచ్చని మంత్రి బదులు చెప్పారు. తాము పరిశోధన సంగతి మాట్లాడడం లేదని, తాము సామాన్యునిగా ఈ ప్రశ్న వేస్తున్నామని శ్రీ లచ్చన్న అన్నారు. ఇందులో రహస్యంగా చూచే వ్యవహారం ఏమీ లేదని అంతా బహిరంగంగానే జరుగుతోందని అది చట్ట సమ్మతమని మంత్రి చెప్పారు.

విశాఖపట్నం, రాజమహేంద్రవరం ప్రాంతాలకు కూడా పాలు సరఫరా చేయడానికి సహకార సంఘాలు పెట్టుకుంటే ప్రభుత్వం అప్పులు యిస్తుందని హైదరాబాద్‌లో 16, 17 లక్షలు అప్పులు యివ్వగా చాల భాగం పనులు అయిందని మంత్రి అన్నారు. శాసన సభ్యులకు కూడా ఏమయినా అప్పులు యిస్తారా అని శ్రీ లచ్చన్న అడుగగా ఒక గేదె పెట్టుకుంటే ఇస్తానని మంత్రి చెప్పారు.

మరి విజయవాడ నుంచి పురపాలక ప్రాంతాలలో కూడా ఏమయినా చూస్తారా అని శ్రీ చలపతిరావు అడుగగా సహకార సంఘాలుపెడితే అక్కడ యిస్తామని మంత్రి అన్నారు.

నిజామాబాద్, వరంగల్ పట్టణాలలో పాలశీతల కేంద్రాలు పెట్టి పట్టు ప్రక్కల పాడి పరిశ్రమను ప్రోత్సహించ దలచిందని మంత్రి అన్నారు.

చిత్తూరులో స్పీడస్ గుంటి వస్తిన యంత్రాలు ఉపయోగించడంలో కొంత ఆలస్యం అయిందని అంగీకరించారు. 1956—57లో ఒక డిప్యూటీ డైరెక్టరు 65 వేల రూపాయలు దుర్వినియోగం చేశాడనటమంటే ఆరోపణ కూడా దర్యాప్తులో ఉందని మంత్రి తెలిపారు. పాలశాఖలో మరిగా ఆరోపణలూ, ఏమిటని శ్రీ వావిలాల అడుగగా, నిర్దిష్టమైన ఆరోపణలుచేస్తే వివరణయిస్తామన్నారు అంటే నాకు సంఘం నివేదికలు చూస్తే, అవన్నీ వెల్లడవుతాయని, లంచ్ ఆరోపణలు గా వారిని తెల్పి పైకి మార్చేట్లు సరిపెట్టమంటే ఎలాగని శ్రీ వావిలాల అన్నారు.

కొత్త పరిశ్రమ పెంచడాన్ని నేను సమర్థిస్తాను పెంచడాన్ని సమర్థిస్తూనే పరిశ్రమ మంత్రి ప్రస్తావించిన వ్యవహారాలు సమర్థిస్తే ఇవి మేనీళ్లకు చన్నీళ్ళు గా ఉండ గలవనిఅన్నారు. బాబ్జాలు తప్ప మిగతా వారంతా లోపలికి కోడిగుడ్డు తినాలని, అందువల్ల బాగా బలం పెరగ గలదని శ్రీ కాకాని సభ్యులు నవ్వుతుండగా సమాధానం యిచ్చారు.

పాలకు ఒక కోడిపిల్లను కొని కోళ్లను పెంచుకోండి అన్నారు. ఇక పశువులకు పక్షులకు పెంచుకోండి అన్నారు.

(మిగతా 7వ కాలంలో)

బహిష్కృతులైన ఆరుగురు కాంగ్రెసు ఎం. ఎల్. ఎ. ల స్థానాలు

శాసనసభలో ప్రస్తావన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 12: కాంగ్రెసు పార్టీనుంచి ఇటీవల బహిష్కరించబడిన ఆరుగురు తెలంగాణా శాసనసభ్యులకు శాసన సభలో వేరుగా స్థానాలు ఏర్పాటు కాబడినవో లేదో ఈవేళ స్వతంత్రపార్టీ ఉపనాయకుడు శ్రీ బి. రత్నసభాపతి తెలుసుకొనగోరారు.

శాసనసభ గత సమావేశానికి, ప్రస్తుత సమావేశానికి మధ్యకాలంలో చాలా రాజకీయమైన మార్పులు రాష్ట్రంలో జరిగినవనీ, వాటిలో ఆరుగురు కాంగ్రెసు శాసనసభ్యులను పార్టీనుంచి బహిష్కరించడం ఒకటనీ, వారు ఇంకా కాంగ్రెసుపక్షం స్థానాలలోనే కూర్చుంటున్నారా లేక విడిగా స్థానాలు సభాపతి ఏర్పాటు చేశారా అని శ్రీ రత్నసభాపతి ప్రశ్నోత్తరాల సమయానంతరం అడిగారు.

ఆ విషయాన్ని గురించి తమకు నిన్ననే సమాచారం అందినదనీ, వారికి స్థానాల ఏర్పాటును గురించి శాసనసభ కార్యదర్శి శ్రీ చౌదరి చూస్తున్నారనీ, అందు గురించి తాము రేపు గాని, 16 వ తేదీగాని ఒక ప్రకటన చేయగలమనీ సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి చెప్పారు.

ప్రత్యేక తెలంగాణా ఏర్పాటును సమర్థిస్తున్న శ్రీ పి. గోపాల్‌రెడ్డి కాంగ్రెసు కాంగ్రెసుపార్టీలో నుంచి ఎవ్వరూ కూడా బహిష్కరింపబడలేదనీ, ఆ ఆరుగురు సభ్యులలో అఖిల భారత కాంగ్రెసు సంఘ సభ్యులు కూడా ఉన్నందువల్ల ప్రదేశ్ కాంగ్రెసు బహిష్కరించడం అంటూ ఉత్పన్నం కాదనీ, ఎవరిది అసలైన కాంగ్రెసుపార్టీయో చూస్తామనీ అన్నారు. ఈలోగా ప్రభుత్వం ఏమైనా చేస్తే, దాని విషయంలో సభాపతి తొందరపడరాదని శ్రీ గోపాల్‌రెడ్డి కోరారు.

శ్రీ గౌతు లచ్చన్న: మంత్రిపదవుల నుంచి పొమ్మన్నప్పటికీ పోకుండా ఉండే మంత్రులా లేక కాంగ్రెసుపార్టీలో సభ్యులు కూడా పొమ్మన్నా పోయేట్లు లేరేమిటి ?

కాంగ్రెసువారు తమలో వున్న తగాదాలను పరిష్కారం చేసుకుంటారనే విశ్వాసం తమకు ఉన్నదనీ, తాము ఏమీ తొందరపడడం లేదనీ సభాపతి అన్నారు.

రాష్ట్రపతి గిరి మద్రాసు రాక

స్టేషన్‌లో ఘనస్వాగతం

మద్రాసు, సెప్టెంబర్ 12 : రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి ఢిల్లీనుంచి ప్రత్యేక రైలులో నేటి ఉదయం ఇక్కడకు వచ్చినప్పుడు ఆయనకు ఘనస్వాగతం లభించింది.

సెంట్రల్ రైల్వే స్టేషన్‌లో రైలు ఆగగానే శ్రీగిరి తన బోగీనుంచి క్రిందకు దిగి పెంటపేటమీదుగా గవర్నర్ సర్దార్ ఉజ్జల్ సింగ్, ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి అలవాటు ప్రకారం పూలమాలలు వేశారు. తాంబరంలోని భారత సైనికదళానికి చెందిన ఒక విభాగం సమర్పించిన గౌరవ వందనాన్ని రాష్ట్రపతి స్వీకరించారు.

స్టేషనుకువచ్చిన అసంఖ్యాకమైన ప్రముఖులను పరిచయం చేసిన తర్వాత రాష్ట్రపతి కారు ఎక్కి ఉన్న కారులో రాజభవన్‌కు వెళ్లారు. ఈ కారును రైల్వే స్టేషను పరిసరాలకు తీసుకుని వచ్చారు.

నగరంలోని వివిధ సాంఘిక సంస్థలు, కార్మిక సంఘాల తరఫున శ్రీ గిరిని, శ్రీమతి సరస్వతిబాయిగిరిని పూలమాలలతో ముంచెత్తారు.

రాష్ట్రపతికి అభివాదాలు తెలుపడానికి స్టేషనుకు వచ్చినవారిలో రాష్ట్ర మంత్రులు, మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ కె. వీరాస్వామి, నగర మేయర్ శ్రీ వేలూరు డి. నారాయణన్, ప్రధాన కార్యదర్శి శ్రీ పి. ఎ. రామకృష్ణన్, పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఆర్. ఎం. మాధవన్, త్రివిధ బలాల అధికారులు, నగరంలోని వివిధ దౌత్య కార్యాలయాల ప్రతినిధులు ఉన్నారు

ఉభయ కమ్యూనిస్టు పార్టీల కార్యకర్తలు వివిధ కార్మిక సంఘాల నాయకులు స్టేషన్ ఎదుట తమ తమ పతాకాలను పట్టుకుని నిల్చుండి, శ్రీ గిరి కారు అటు రాగానే పెద్ద పెట్టున నినాదాలు చేశారు. జనాన్ని అదుపులో పెట్టడం పోలీసులకు చాలా కష్టమైంది.

రాష్ట్రపతి నగరంలో రెండు రోజుల పాటు ఉండి ఆదివారం ఉదయం పుదుచ్చేరి యలుదేరి వెడతారు.

సికింద్రాబాద్‌లో బస్సుకు నిప్పు

తెలంగాణా ఉద్యమకారుల చర్య

హైదరాబాదు, సెప్టెంబరు 12 : తెలంగాణా ఆందోళనకారులు నేడు సికింద్రాబాద్ వద్ద లాలాగూడలో ఒక ఆర్. టి. సి. బస్సుకు నిప్పు పెట్టారు.

గత కొద్ది రోజులుగా అక్కడక్కడ బస్సులకు నిప్పు పెట్టడం, డ్రైవర్లను కొట్టడం, రాళ్లు రువ్వడం వంటి సంఘటనలు జరిగినట్లు వార్తలు అందుతున్నాయి.

అధికారుల కథనం పట్టి నిప్పు పెట్టిన బస్సు పైర్లకు కొద్దిగా దెబ్బ తిన్నాయనీ, మరో బస్సు గాజు కిటికీలు పగిలి పోయినవనీ తెలుస్తున్నది.

గురువారంనాడు రాళ్లు రువ్విన సంఘటనలు జరిగిన మహేశ్వర్ టాకీసు, పరేడ్ గ్రౌండ్స్, ప్రాంతాలలోని పాటశాలలో ఎటువంటి సంఘటనలు దవర్జన్య చర్యలు జరగకుండా పోలీసులు నేడు జాగ్రత్త తీసుకున్నారు. పోలీసు గస్తీ ఎక్కువ చేశారు.

ఇది యిలా ఉండగా వైద్య, స్త్రీల కళాశాలలో విద్యార్థులు హాజరు వారటం ఎక్కువైంది. అలాగే క్రైస్తవ పాటశాలలో కూడా ఎక్కువగా విద్యార్థులు హాజరవుతున్నారు.

(యు. ఎన్. ఐ.)

రామ చరిత మానస్ ఉత్సవాలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12 : తులసీదాస్ రచిత రామచరితమానస్ ప్రచురణ—చతుర్థ శతవార్షిక ఉత్సవం నాగరి ప్రచారణీ సభవారు జరుపనిశ్చయించారు. డిసెంబర్‌లో ఉత్సవం జరుగుతుంది.

ఉత్తరప్రదేశ్ ఉపముఖ్యమంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠి అధ్యక్షులుగాను శ్రీ కె. పి. సింహ్ కన్వీనర్‌గాను ఉత్సవాల నిర్వహణకు ఒకసంఘాన్ని ఏర్పాటు చేశారు.

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12 : రాంగో నుంచి భారతీయులను బహిష్కరిస్తూ కాంగో ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వు చేసింది. కాని మానవత దృష్టిలో ఈ సమస్యను రెండవ పరిశీలించాలని భారత ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది.

ఆసియా భద్రతపై భారత్ వైఖరి

వాషింగ్టన్ చర్చలలో దినేష్‌సింగ్ వివరణ

వాషింగ్టన్, సెప్టెంబరు 12 : భారత విదేశాంగ మంత్రి శ్రీ దినేష్‌సింగ్, సోవియట్ విదేశాంగ మంత్రి శ్రీ ఆండ్రీ గ్రోమికోలు నేడు ఇక్కడ 90 నిముషాలసేపు సమావేశమయ్యారు. ఆసియా భద్రతకు సంబంధించిన సమస్యల గురించి, ప్రపంచ సమస్యల గురించి విడిత చర్చలను జరిపి పరస్పర అభిప్రాయాలను పరస్పరం తెలుసుకున్నారు.

ఎయిర్మాన్, ఎత్తిమాసియాంటి ఆల్ ఎయ్యూమైన ప్రపంచ సమస్యలన్నింటినీ, ఆసియా భద్రతపైన భారత్ వైఖరిని శ్రీ దినేష్‌సింగ్ శ్రీ గ్రోమికోకు వివరించారు.

ఉభయులూ నేడు ద్వైపాక్షిక సమస్యల గురించి తిరిగి చర్చించినప్పుడు శ్రీ గ్రోమికో కూడా పై విధమైన ప్రకటనే చేయగలరని ఆశిస్తున్నారు.

చర్చలు చాలా స్నేహపూర్వకమైన వాతావరణంలో సాగుతున్నాయని అధికారుల అన్నారు.

ఉభయదేశాలమధ్య సన్నిహిత, స్నేహపూర్వక సహకారం ఇరువురు ఉన్నతస్థాయికి చేరుకోవాలంటూ ఇంతకుముందు రెండు సందర్భాలలో ఇద్దరు మంత్రులు ప్రసంగాలు చేసినప్పుడే శ్రీ వెంకట్రిదోరణి వ్యక్తపరుచుకున్నారు.

శ్రీ దినేష్‌సింగ్ తన ప్రసంగంలో భారత్‌లోని ఇటీవలి రాజకీయ పరిణామాలను గురించి ప్రస్తావించారు. కొత్త విత్యాసాలకు, కొత్త పూపాలకు తావిస్తూ, తమ దేశంలో తరచు ఎన్నికలు జరుగుతాయని ఆయన అన్నారు. రాజ్యాంగానికి అనుగుణంగా 50 కోట్లమంది ప్రజల జీవనపరిస్థితి మెరుగుపడే విధంగా మొత్తం సమాజం స్వరూప స్వభావాలను మార్చడం భారత్ లక్ష్యమని అన్నారు.

మార్చిడి సాధనకు అచ్చజెప్పడం అనేది ఎల్లప్పుడూ త్వరితగతిని ఫలితాన్ని సాధించే మార్గం కాకపోయినప్పటికీ, ఈ విషయంలో భారతదేశం సహేతుకమైన విజయాన్ని సాధించినందుకు తనకు సంతోషంగా వున్నదని ఆయన చెప్పారు.

భారత్ ఆర్థికాభివృద్ధి సాధనలో సోవియట్ సహకారానికి శ్రీ దినేష్‌సింగ్ హృదయపూర్వకమైన జోహార్లను అర్పిస్తూ, సత్సంబంధాల చరిత్రదృష్ట్యా ప్రపంచశాంతి సాధనకు, ఆసియాలో శాంతి, సుస్థిరత్వాల సాధనకు, వలసపరత్వంక్రింద నలిగిపోయిన ప్రాంతాల పటిష్టతకు ఉభయదేశాలు కలిసి మెలిసి కృషిచేయాలనడం సహజసిద్ధమేనన్నారు.

భారత్, సోవియట్ యూనియన్‌ల మధ్య సంబంధాలు, పర్యటనలు, సంస్కృతి దేశాలమధ్య సంబంధాలకు ఒక చక్కని ఉదాహరణ అని ఆయన చెప్పారు.

శ్రీ గ్రోమికో మాట్లాడుతూ, ఉభయ దేశాలమధ్య స్నేహసంబంధాలు ఏ విధంగా కొనసాగుతున్నాయని అన్నారు.

ప్రపంచశాంతి, ఉభయదేశాలమధ్య సంబంధాల పటిష్టత పేరుమీద భారతీయ ప్రజల ప్రయోజనాలకోసం శ్రీమతి ఇందిరాగాంధి ప్రభుత్వం చేస్తున్న సమాత్తరమైన లాభదాయకమైన కార్యక్రమాలు మనకు తెలుసునని అయిన అన్నారు

మొత్తంమీద ఉపఖండాలు హోల్‌వాన్‌స్కి, ఉపస్థిత్వ, సాంస్కృతికశాఖ మంత్రి మదామ్ ఫర్త్సేవా, ఉపవిదేశ వాణిజ్యమంత్రి కుజుమిన్, విదేశాంగశాఖ ఉపమంత్రి పెర్యూవిన్‌లు కూడా విందుకు హాజరైనారు.

హిందుస్థాన్ ఏరోనాటిక్స్ కార్మికుల సమ్మె నోటీసు జారీ

హైదరాబాద్, సెప్టెంబరు 12 : తమ డిమాండ్లను ఆమోదించక పోతే సెప్టెంబరు 26 తరువాత ఏదో ఒక రోజునుండి నిరవధిక సమ్మె చేయగలమని ప్రభుత్వరంగంలోగల హిందుస్థాన్ ఏరోనాటిక్ సంస్థ కార్మికులు నోటీసు యిచ్చారు.

వేతనాలను కరువు భత్యాన్ని పునర్వ్యవస్థీకరించాలని, ఇంటలిజెన్స్ భత్యం యివ్వాలనీ, నగరభత్యం యివ్వాలనీ నివాసవాడలో యిళ్ళు కేటాయించాలనీ, ప్రయాణ సౌకర్యాలు కల్పించాలనీ కార్మికులు కోరుతున్నారు.

అన్ని కార్పొరేషన్‌లకు ఒకే మునిసిపల్ చట్టం

మద్రాసు పౌర సన్మాన సభలో రాష్ట్రపతి శ్రీ గిరి సమర్థన

మద్రాసు, సెప్టెంబరు 12: దేశంలోని అన్ని కార్పొరేషన్‌లకు ఒకే మునిసిపల్ చట్టం ఉండాలన్న వాదనను రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేడు సమర్థించారు.

నేటి సాయంకాలం రిప్పన్ భవనంలో మద్రాసు కార్పొరేషన్ చేసిన పౌరసన్మానానికి శ్రీ గిరి సమాధానం యిస్తూ "రాబోయే సమాజ సైనిక ప్రతిపాదనే అన్నారు.

ప్రస్తుతమున్న కార్పొరేషన్‌లకుగల ఆదాయ మార్గాలు మరికొన్నిటికి లేవనీ, ఒకే మునిసిపల్ చట్టం వుంటే, అన్ని కార్పొరేషన్‌లకు సమానావకాశాలు ఉండగలవనీ స్వాగతోపన్యాసంలో పేర్కొన్నారు. మేయర్ శ్రీ వేలాల్ డి. నారాయణన్ సన్మానపత్రాన్ని చదివి, రాష్ట్రపతికి సమర్పించారు.

ఈ ప్రతిపాదనను తాము భారత ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తామని రాష్ట్రపతిపోలీ యిస్తూ ఎంతో సూచనను ప్రభుత్వం జాగ్రత్తగా పరిశీలించగలదని తాము భావిస్తున్నామన్నారు.

పనిముట్టు, ప్రవర్తన, నిబంధనలే అవసరాన్ని గురించి తెలుపుతూ ప్రజలు ఆర్థిక స్వాతంత్ర్యాన్ని పొందలేకుండా ఉండడానికి, రాజ్యాంగం యిచ్చిన హక్కుల అన్నింటినీ అనుభవించలేక పోవడానికి కారణం విచ్ఛిన్న కర శక్తులే అన్నారు. ఈ విషయంలో ప్రజలు తమనే నిందించుకోవాలిగాని ప్రభుత్వాన్ని నిందించి ఉపయోగం లేదన్నారు.

ప్రజల అవసరాలను తీర్చడంలో తమ కర్తవ్యాన్ని నిర్వహించవలసిందని కార్పొరేషన్‌లకు శ్రీ గిరి విజ్ఞప్తి చేశారు.

పార్టీ రాజకీయాలను రాజకీయ వేత్తలకు వదలిపెట్టి వ్యవహరించవలసినదిగా సభ్యులను కోరారు.

పరిషత్తులలో సాయీసంఘాల అనుమతిలేకుండా ఖర్చులు

శాసనసభలో మంత్రి రామస్వామి సమాధానం: పలువురు సభ్యుల విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 12: జిల్లా పరిషత్తులలో స్థానిక సంఘాల ఆమోదం లేకుండానే నిధుల వినియోగం జరుగుతున్నందుకు రాష్ట్రశాసన సభలో నేడు పలువురు సభ్యులు విమర్శిస్తూ, ఈ విధానం అనేక అవకతవకలకు దారితీస్తున్నదనీ, ప్రభుత్వం ఈ పద్ధతిని మార్చాలనీ కోరారు.

మంజూరు గాక ముందే ఖర్చు చేయడంలో పొరపాటుఏమీలేదనీ, ఆ తరువాత స్థానిక సంఘాల ఆమోదం పొందడం జరుగుతూనే ఉన్నదనీ, అయితే ముందుగా ఆమోదంలేకుండా ఖర్చు చేసిన నిధులకు తరువాతనయినా ఆమోదం పొందిన ఎక్కడో సర్‌చార్జీ విధించడం జరుగుతున్నదనీ పంచాయితీ రాజ్యమంత్రి శ్రీ తోటరామస్వామి ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ బి. నిరంజనరావు, శ్రీ బి. రత్న సభాపతిగారల వ్యల్ప వ్యవధి ప్రశ్నకు జవాబిస్తూ చెప్పారు.

మంజూరు కాకుండానే ఖర్చు చేస్తే అది చట్టవిరుద్ధంకాదా అని శ్రీ బి. లచ్చన్న ప్రశ్నించారు. చట్టవిరుద్ధం కాదు అని మంత్రి అన్నారు.

స్థానిక సంఘాల ఆమోదం లేకుండా ఖర్చు చేసేవారిపైన చర్య తీసుకోవడం అవసరమనీ, ఆమోదంలేకుండా ఖర్చుచేసి, తరువాత ఆమోదం పొందే పద్ధతి సరియైనది పద్ధతి కాదని శ్రీ కె. గోవిందరావు, శ్రీ కాజారావు నాథం, శ్రీ బి. రత్నసభాపతి ప్రభృతులు అన్నారు.

కలెక్టర్లు అత్యవసర పరిస్థితిలోనే ముందు ఆమోదం లేకుండాకూడా ఖర్చు చేయవచ్చునని మంత్రి శ్రీ రామస్వామి, శ్రీ రామనాథం వేసిన ఉపప్రశ్నకు జవాబుగా చెప్పారు.

(2 వ కాలం తరువాయి)

వచ్చే వ్యాధుల చికిత్సకు ప్రభుత్వం తీసుకున్న చర్యలను గురించి మంత్రి వివరించారు.

హిందీలో సమాధానం

మంత్రి శ్రీ రామచంద్రరావు కల్యాణ తమ శాఖపై సభ్యులు చేసిన విమర్శకు సమాధానం హిందీలో చెప్పడానికి ప్రయత్నించగా గౌరవ మంత్రికి తెలుగు బాగా వస్తుని అందువల్ల తెలుగులోనే చెప్పాలని శ్రీ పి. వి. కె. రావు, శ్రీ గంట్ల సూర్యనారాయణ కోరారు. కనిమంత్రికి యిచ్చిన గడువు 10 నిముషాలే అయినందువల్ల మంత్రి తెలుగు చెబుదామని అనుకున్నా ఆయనకు హిందీలో సమాధానం చెప్పేటప్పటికే గడువు అయిపోయింది. గౌరవ సభ్యుల విమర్శలను సూచనలను ప్రభుత్వం శ్రద్ధగా పరికిస్తుందని, ట్రాక్టర్ల సరఫరా కూడాపెంచినంతవరకూ చేయడానికి యత్నిస్తుందని రైతులకు క్రయ విక్రయ సౌకర్యాలు కూడా పెంచుతుందని మంత్రి హామీ యిచ్చారు.

నిజాం పట్నంలో రేవు నిర్మాణం

మత్స్య శాఖ మంత్రి శ్రీ ఎస్. ఆర్. ఎ. ఎస్. అప్పలనాయుడు దివిసీమలో ప్రారంభిస్తున్నటువంటి మత్స్య శాఖ అభివృద్ధి సమగ్ర పథకం అక్కడ చేపలు ఎట్టే రేవు నిర్మాణం కానందువల్ల వచ్చే నష్టాలు ప్రస్తుతానికి ఆగిపోయిందని, ఆనిర్మాణం రావడంతోనే దీని ఆలోచన జరుగుతుందని చెప్పారు. అలాగే నిజాంపట్నంలో ఒకరేవు నిర్మాణానికి 193 లక్షల రూపాయలు కేటాయించడం జరిగిందని ఆ రేవు అభివృద్ధికి కూడా ప్రభుత్వం ఆలోచిస్తోందని మంత్రి చెప్పారు. సబ్సిడీరేట్లపై నైలాన్ నెట్‌లు యివ్వడం సాధ్యం కాదన్నారు.

ఉప్పు టేరు వద్ద చేపలు ఎట్టే రేవు నిర్మాణం చేసి కృషి జరుగుతోందని మత్స్య పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని మంత్రి చెప్పారు.

కోళ్ల తిత్మాలన్నీ పీగి పోయాక పద్దులకు సభలో ఆమోదం తెలిపారు.

సాగర్ క్రింద 20 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ

శాసనసభలో మంత్రి సిద్ధారెడ్డి వివరణ

హైదరాబాద్, సెప్టెంబరు 12 : నాగార్జునసాగర్ ప్రాజెక్టు కుడికాలువ క్రింద 11.74 లక్షల ఎకరాల ఆయకట్టు, ఎడమ కాలువ క్రింద 8.8 లక్షల ఎకరాల ఆయకట్టు తాత్కాలికంగా స్థిరీకరించబడింది అని ధారీ నీటి పారుదల పథకాల మంత్రి శ్రీ శీలం సిద్ధారెడ్డి ఈవేళ శాసన సభలో తెలియజేశారు.

ఇందులో కుడి కాలువ ప్రాంతంలో 4.36 లక్షల ఎకరాల భూమి మాగాణి సాగు క్రింద, 7.39 లక్షల ఎకరాల భూమి మెట్టసాగు క్రింద ఉన్నది. ఎడమకాలువ ప్రాంతంలో మాగాణి సాగుక్రింద ఆరు లక్షల ఎకరాల భూమి, మెట్టసాగు క్రింద 2.80 లక్షల ఎకరాల భూమి ఉన్నది.

తెలంగాణా ప్రాంతానికి సంబంధించి సంతపేటకు లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద ఉన్న 50 వేల ఎకరాలు సహా 5.70 లక్షల ఎకరాల ఆయకట్టు అసలుడే స్థిరీకరించబడినట్లు మంత్రి తెలియజేశారు.

తుంగభద్ర ప్రాజెక్టు మరువ కాలువ క్రింద రు. 50 లక్షల ఖర్చుతో రాళ్ల పిట్టల వద్ద ఒక రిజర్వాయర్ నిర్మించే యోచన కలదని మంత్రి చెప్పారు.

ఈ సమయం ప్రస్తుతం రిపోర్టు ఇంజినీర్ ఎంక్వయిరీలో ఉన్నది. రాతిపాపాలో తెరువును జడ్చర్లలోగా మార్చే విషయాన్ని గూర్చి పరిశీలిస్తామని ప్రస్తుతం చెప్పలేమని మంత్రి తెలియజేశారు.

(యు.ఎన్.ఐ.)

ప్రభుత్వ కార్యాలయాల వద్ద 23 వ తేదీనుంచి పికెటింగ్

బంజరు భూముల ఆక్రమణదారుల ఉద్యమం: కృష్ణాజిల్లాలో 16 వ తేదీనుంచి ప్రారంభం

విజయవాడ, సెప్టెంబరు 12 : చాలా కాలంగా బంజరు (ప్రభుత్వ పోరంబోకులు) భూములు సాగుచేస్తున్న భూములలోని కౌలుదారులు, పేదరైతులు సెప్టెంబరు 23 నుంచి రాష్ట్రం అంతటా ప్రభుత్వ కార్యాలయాల ముందు సామూహికంగా పికెటింగ్ జరుపుతారు.

బంజరు భూముల ఆక్రమణను, నిత్యావసరాలకు సంబంధించిన సంయుక్త కార్యాచరణ సంఘం కన్వీనర్ శ్రీ గుజ్జల యల్లమందారెడ్డి పత్రికా విలేకరులకు గోస్మిలో పై విషయాన్ని వెల్లడించారు.

గత రెండు సంవత్సరాలుగా తాడాపు 10 వేల ఎకరాల భూమి ఆక్రమించడం జరిగిందన్నారు. ఈ ఉద్యమం కొనసాగుతుందన్నారు. సాగుకు లాయకీ అయిన ప్రభుత్వ భూములు ఉన్నచోట వ్యవసాయం చేయకుండా ఆక్రమించిన ఇతర వ్యవసాయదారులు, దేశభక్తి యుతమైన పని అయిన అన్నారు.

పాలకులంగా ఆక్రమణలోగల వ్యవసాయ

ఆంధ్రపత్రిక

తుఫాన్ బాధితులకు సహాయనిధి

మే నెల 16వ తేదీనుంచి 4 రోజులపాటు నెల్లూరు, గుంటూరు, కృష్ణా, పశ్చిమ గోదావరులు, ఖమ్మంజిల్లాలు భయంకరమైన తుఫానుదెబ్బకు గురియైనవి. పంటల వరదలు సంభవించి అపారమైన నష్టం వాటిల్లినది. వేలకొద్ది ఇండ్లు కూలిపోయి దెబ్బతినిపోయాయి. విశేష జననష్టం, పశునష్టం సంభవించింది. ఇళ్లు కూలిపోయినవి అనేకమంది నిర్వాసితులైనారు. ఈవిధంగా తుఫానువలన బాధ రాష్ట్రమంతటికి అవధి లేనిదయింది. ఈ బాధితులలోనైనవారికి ఎవరి శాయశక్తిని వారు సహాయం చేయడం మానవీయమైన ధర్మం. అందుకుగాను ఆంధ్రపత్రిక తుఫాను బాధితుల సహాయార్థం నిధి ప్రారంభం చేసినది. బాధలో వున్నవారికి మానవులకు తోచినరీతిని సహాయం చేయడం పుణ్యకార్యం. సకల ఆంధ్రప్రజలేకాక, యావద్భారత ప్రజలకూడ ఈ పుణ్యకార్యంలో పాలుపంచుకుని తమ ధర్మాన్ని నిర్వహించగలరని మా విశ్వాసం. ప్రతి విరాళము సంపినవారి పేరుతోసహా ప్రకటింపబడుతుంది. విరాళాలు మీ తాలూకు ఆంధ్రపత్రిక 7, తంబుచెట్టి వీధి, మద్రాసు—1కిగాని, గాంధీనగరం, విజయవాడ—3కి గాని పంపించవచ్చును.

చెక్కులు, డ్రాఫ్టులు పంపేవారు వాటిపై "ఆంధ్ర క్రైస్తవ రిలీఫ్ ఫండ్ అని వ్రాసి, కేరాఫ్ మేనేజరు, ఆంధ్రపత్రిక అని వ్రాయాలని అభ్యర్థన.

12—9—69వ తేదీన 'ఆంధ్రపత్రిక' విజయవాడ కార్యాలయానికి అందిన విరాళాలు :

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అనువాదశాఖ హైదరాబాదు సిబ్బంది :	
కె. రామస్వామి, జూనియర్ ఆసిస్టెంటు ట్రాన్స్‌లేటరు	10—00
ఆర్.కె. పారవాన్ బాబు, టైపిస్టు.	5—00
పెమ్మరాజు రామలింగేశ్వరశర్మ, తెలుగు టైపిస్టు.	5—00
విశ్వనాథ అయ్యరు, క్యాంటీన్ ప్రొప్రైటరు.	5—00
కుమారి మోనికా, ఎ.వి. టైపిస్టు.	5—00
కె.జె. కృపావరం, నవోదయ హిందీ అనువాదకుడు.	3 00
డి. గరుడాచలం, అప్పరు డివిజను క్లర్కు.	3—00
మహమ్మద్ ఉస్మాన్ ఆలీఖాన్ క్లర్కు.	2—00
పి.హెచ్. కామేశ్వరరావు, అటెండరు.	2—00
నాగభూషణం, అటెండరు.	2—00
డి. మేఘశ్యాం, ఉర్దూ హోయ అనువాదకుడు.	1—00
11—9—69వ తేదీన 'ఆంధ్రపత్రిక' మద్రాసు కార్యాలయానికి అందిన విరాళాలు :	
మునిసిపల్ ఉద్యోగుల అసోసియేషన్, తిరుపతి వారు ఈ దిగువ విరాళాలు ఇచ్చారు :	
ఎ.వి. పార్థసారథి	5—00
జి.శివశంకరరెడ్డి	10—00
బి. కృష్ణకుమార్	5—00
ఎస్. రామయ్య	5—00
టి. మురహరి	5—00
శేషారెడ్డి	5—00
పి.ఎస్. మునిరత్నం	3—00
ఇ. పురుషోత్తం	3—00
పిహెచ్. పరదేశి	2—00
ఎ. వెంకటరామన్	1—16
సుబ్బరామన్	1—00
వజీరుద్దీన్	1—00
వరమని	1—00
జి.పి. రామానుజులు	1—00
ఎస్. శ్రీనివాసులు	1—00
అచ్యుతన్	4—00
వి. సాంబశివరావు	4—00
రామలింగేశ్వరం	2—00
కె. రామలింగేశ్వరం	2—00
కె. జానకీబాయ్	2—00
మునికృష్ణప్పిళ్లై	3—00
శ్యామసుందర్	2—00
వి. నీలకంఠేశ్వరశాస్త్రి	1—00
ఉప్పూడి అప్పలస్వామి, కాకినాడ	20—00
ఎస్.వి. రామచంద్రరావు, వేదల.	5—00
మర్రిపాటి గంగారావు, అన్నపూర్ణమ్మ, కోటేశ్వరరావు, సూర్యకాంతం, రామారావు, సుభద్రాదేవి, కె. సత్యన్నారాయణ, అమ్మాజి, పెంటపల్లి.	8—00
ఎ. హెచ్. కామేశ్వరరావు ఏలూరు.	1—00

నిన్న ప్రచురించిన శ్రీ శారదా ఆర్కెస్ట్రా అండ్ కల్చరల్ అసోసియేషన్ సభ్యులు ఇచ్చిన విరాళముల వివరములు :

డా. ఎం.కె. రామాచార్యులు	2—00
కె. రాజేశ్వరరావు	1—00
టి.పి.కె. రామానుజం	1—00
ఎస్. సుబ్బారావు	3—00
ఎ. బాబూరావు	2—00
ఎం.వి. శేషాచార్యులు	2—00
ఎ. సూర్యనారాయణస్వామి	2—00
ఎం.పి.వి.వి. గోపాలకృష్ణమాచార్యులు.	1—00
ఎం. రామకృష్ణాచార్యులు	2—00
పి. రంగాచార్యులు	5—00
కె.వి. రమణమూర్తి	1—00
ఎం. జగన్నాథస్వామి	2—00
కె. కమలనాథం	3—00
మురళీకృష్ణభవన్	1—00
ఎ. నర్సింహమూర్తి	1—00
కె. రాజులు	1—00
ఎన్.వి. సుబ్రహ్మణ్యం	1—00
టి.ఎస్. పిహెచ్.ఎస్. శర్మ	2—00
పి. పిహెచ్. ఈశ్వరరావు	1—00
కుమారి ఎస్. క్రిష్ణవేణి	2—00
వై. అప్పలరాజురెడ్డి	1—00
పి. పిహెచ్. గోవిందం	3—00
డి. సత్యన్నారాయణపట్నాయక్	1—00
టి.వి.ఎస్. మూర్తి	1—00
ఎస్.డి. ప్రసాదరావు	4—00
బి. రాములు	1—00
పి. కూర్మస్వామి	1—00
బి.ఎల్.ఎస్. గుప్త	1—00
కె. జంగయ్య	1—00
పి. పిహెచ్. మంగరాజు	1—00
ఎన్.వి.ఎల్. నరసయ్య	3—00
ఎన్. కరింగారు	1—00
ఎన్.పిహెచ్. శేషరం	2—00
పి. సూర్యనారాయణ	1—00
మొత్తం :	1,62,734-38

కాంగ్రెసులో చీలిక రాజకీయ విభజన

శ్రీ నీలం రాజశేఖరరెడ్డి వివరణ

విజయవాడ, సెప్టెంబరు 11 : 1969 ఆరంభాన రాష్ట్రపతి ఎన్నిక 1972 తరువాత ఉత్పన్నమైతే ఎటువంటి ప్రభావం కలిగిస్తుందన్న అంశం చర్చనీయమైనదని అన్ని పార్టీలు అనుకున్నట్లే కాంగ్రెస్ పార్టీలో కూడా ఆ అభిప్రాయం వ్యక్తమైనదని శ్రీ నీలం రాజశేఖరరెడ్డి నేడిక్కడ పేర్కొన్నారు.

రాష్ట్రపతి ఎన్నికలలో కాంగ్రెసు నోటు పెద్ద ఎత్తున చీలినదనీ 1967 ఎన్నికల తరువాత కాంగ్రెసు గుత్తాధిపత్యం దెబ్బతిన్నదనీ, ప్రతిపక్షాల బలం కూడా పెరుగుతూ వస్తుందనీ ఆయన పేర్కొన్నారు.

కాంగ్రెసు దాదాపుగా మధ్యేమార్గాన్ని అనుసరిస్తూ వచ్చిందనీ, పెట్టుబడిదారీ విధానం పెరిగిందనీ, జరుగవలసినంత అభివృద్ధి జరుగలేదనీ ఆయన అన్నారు.

దేశం అతివాద మార్గాలవైపు పోతుందా లేక మితవాద మార్గాలవైపు పోతుందా అన్న ప్రశ్న ఒకటి పొడసూపుతున్నదన్నారు.

రాష్ట్రపతి ఎన్నికలలో కాంగ్రెసులోని మితవాదులు, గుత్త పెట్టుబడిదారులు జనసంఘం, స్వతంత్రపార్టీ మొదలయినవి ఒక శిబిరంగాను మిగతావారు మరొక శిబిరంగాను ఏర్పడినారన్నారు.

స్థూలంగా మాస్తే వ్యాంకుల జాతీయీకరణ బలపరచినవారు శ్రీ గిరిని బలపరచారనీ, వ్యతిరేకించినవారు శ్రీ గిరి అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకించారనీ అయితే కొన్ని మినహాయింపులు కలవని శ్రీ రాజశేఖరరెడ్డి అన్నారు.

కాంగ్రెసులో వచ్చిన ఈ చీలిక రాజకీయ విభజన అనీ అవగాహన కాగలదనీ అయితే మార్క్సిస్టులు ముక్కలైనారనీ అయిన పేర్కొన్నారు.

వివరంగా పరిశీలిస్తే ఇది రాజకీయ విభజన అనీ అవగతం కాగలదన్నారు.

కాంగ్రెసులో ఏర్పడిన ఈ విభజన ప్రజా సమస్యలకు సంబంధించి అవగాహన చేసుకోవాలన్నారు. ప్రజా సమీకరణ చేస్తే అనేకమైన అభివృద్ధికరమైన పనులు చేయవచ్చునన్నారు.

మొన్న జరిగిన రాష్ట్రపతి ఎన్నికకు గల రాజకీయ ప్రాధాన్యాన్ని అయిన వివరించారు.

మార్క్సిస్టు ఎడ్యుకేషన్ సొసైటీ వారి ఆధ్వర్యాన విశాలాంధ్ర ప్రచురణాలయం పేడపై ఏర్పాటు చేసిన సభలో శ్రీ రాజశేఖరరెడ్డి ప్రసంగించారు.

శ్రీ వరకాల సత్యాభిరామారావు వందన సమర్పణ చేశారు.

అమెరికాతో సమానంగా రష్యాకు ఖండాంతరవేధులు

లండన్, సెప్టెంబర్ 12—

భూమిమీదనుంచి ప్రయోగించే ఖండాంతర రాకెట్ల విషయంలో సోవియెట్ యూనియన్ అమెరికాతో సమాన స్థాయికి చేరినదని అధికారయుతమైనట్టి యుద్ధ వ్యూహాల పరిశీలన సంస్థ తన నివేదికలో తెలియజేసింది.

'1969—70 లో సైనిక బలాలు'' అన్న శీర్షిక క్రింద తన నివేదికను నేడు ప్రచురించింది.

జలాంతర్గాములలో బిగించే రాకెట్ల విషయంలోను, బహుశాత్మ అణ్వాయుధాల విషయంలోను అమెరికా తన ఆధిక్యతను నిలుపుకొంటున్నదని నివేదికలో పేర్కొన్నారు.

రాకెట్లలో ఇప్పటికీ ద్రవరూపమైన ఇంధనాన్నే ఉపయోగిస్తున్నారు. అయితే సోవియెట్ యూనియన్ మాత్రం బహుశాత్మ అయుధ పునః ప్రవేశ శకటాలను (ఎం.ఆర్.వి.) గురించి పరిశోధనచేస్తున్నది. బహుశాత్మమైన స్వతంత్ర లక్ష్యయుతమైన పునః ప్రవేశ శకటాలు (ఎం.ఆర్.వి.) లను తయారు చేసే స్థోమతును సంపాదించింది. 25 మెగాటన్ల శక్తి గల్గిన అణ్వాయుధాలతో కూడిన 200 ఎస్.ఎస్.ఎన్ రాకెట్లను రష్యా మోహరించి వుంచింది. అమెరికన్ రాకెట్ ప్రయోగ స్థావరాలకు ఇది పెద్ద ప్రమాదకరంగా వున్నది.

అమెరికన్ ''మిర్వ్'' కోసం వినియోగించిన పలవలలో వున్న కొత్త అణ్వాయుధాలు, అమెరికా ''దాడి శక్తి''ని అమితంగా పెంపొందిస్తాయి, అంతే కాకుండా అమెరికాకు జలాంతర్గాములలో బిగించిన రాకెట్లు 656 వున్నాయి. రష్యాకు ఇవి 160, బ్రిటన్‌కు 48 మాత్రమే వున్నాయి.

ఖండాంతర మధ్య తరగతి అణ్వాయుధాల విషయంలో వచ్చే నాలుగు మాసాలలో రష్యా, అమెరికాను అధిగమించి పోగలదని నివేదికలో తెలిపారు.

అయితే రష్యా చైనాల మధ్య 5000 మైళ్ళ సరిహద్దు పొడవునా ఎదుర్కోలేని తీవ్రతరం కావడంవల్ల ఉత్తర అట్లాంటిక్ రక్షణ కూటమి భద్రతకు రష్యావల్ల ప్రమాదం అంతగా కన్పించడం లేదు.

రష్యన్లు, చైనీయులు ఇటీవల సరిహద్దులో ముఖాముఖిగా సైనిక బలాలను చాలా తీవ్రంగా పటిష్ఠం చేసుకుంటున్నారు.

పశ్చిమాసియాలో 1967 యుద్ధంలో నిమగ్నమైన దేశాలకు అందుతున్న ఆయుధాల మూలంగా అక్కడ యుద్ధ విమానాలు, ట్యాంకుల సంఖ్య వాస్తవానికి 1967 స్థాయికి చేరుకున్నదని నివేదికలో వివరించారు. ఇజ్రాయేలుకు వున్న అరబ్ దేశాలకు 1967 యుద్ధం నాటికంటే ఈనాడు ఎక్కువ ఆయుధాలు వున్నాయని నివేదికలో తెలిపారు.

రష్యాకు 1967 జూలైనాటికి 1050 ఖండాంతర వేధులు వున్నాయి. 1969 సంవత్సరాంతానికి వీటి సంఖ్య 1150 కావచ్చునని భావిస్తున్నారు. అమెరికాకు 1967 నుంచి 1054 ఖండాంతర వేధులు వున్నాయి. రష్యాకు అదనంగా 700 మధ్య తరగతి రాకెట్లు వున్నాయి. అమెరికాకు ఇలాంటివి లేవు. రష్యన్ ఖండాంతర వేధి 10 వేల మైళ్ళు వెడుతుంది. అమెరికన్ రాకెట్ 900 మైళ్ళు దూరం వెడుతుంది. పోలాలో కమ్యూనిస్టు రాజ్యాలు అంగబలంలోను, ఆయుధబలంలోను, విమానబలంలోను పాశ్చాత్య రాజ్యకూటమిపై పైచేయిగా వున్నాయని నివేదికలో వెల్లడించారు.

చెకోస్లొవేకియా సమావేశంపై వ్యాఖ్యలు

(1 వ పేజీ తరువాయి)

యించినవని, ఉభయులు అంగీకారంతో విన్నవి పెకింగ్ సమావేశం ఏర్పాటు చేయబడి వుంటుందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

ఉత్తర, దక్షిణ వియత్నామ్‌లకు రష్యా చైనాలు రెండూ పెద్ద ఎత్తున సహాయం అందజేస్తున్నందున మాస్కో—పెకింగ్ మధ్య ఏదైనా అవగాహనకుదిరితే దాని ప్రభావం వియత్నామ్ యుద్ధంపై హెచ్చుగా వుంటుందనడంలో పరిశీలకులు సందేహిస్తున్నారు.

వియత్నామ్‌లో కమ్యూనిస్టుల యుద్ధానికి ద్రోహం చేస్తున్నట్లు రష్యా, చైనాలు రెండూ పరస్పరం విమర్శించుకుంటూ పొరుగు ప్రక్క రెండు దేశాలు పెద్దయెత్తున ఆయుధ సహాయం అందజేస్తున్నాయి.

'రష్యా, చైనా తగాదాపై భ్రమలకు తావు లేదు'

పెకింగ్‌లో నిన్నరాత్రి కోసిగిన్, చౌ ఎన్—లైల మధ్య సమావేశం జరిగిన తరువాత పరిశీలకులు ఈ క్రింది గుణపాఠం తెలుపుతున్నారు.

కమ్యూనిస్టు దేశాల మధ్య తీవ్రమైన విభేదాలు వుండవచ్చు. ముఖ్యంగా రష్యా చైనాలమధ్య వైరం వుండవచ్చు. అంతమాత్రాన పైకి కనిపించే ఘటనలను ఆధారం చేసుకుని ఎలాంటి భ్రమలకు లోనుకారాదు.

తమమధ్య సత్యత వుంటేనేతమ ప్రయోజనాలకు అనుకూలమని రష్యా, చైనాలు అభిప్రాయపడితే, ఇరువక్షాల అగ్రనాయకులు కొద్దిసేపు సమావేశం జరిపినప్పటికి తమ సిద్ధాంత విభేదాలను అతిసులభంగా వక్కకు తొలిసేయగలవు. 30 ఏళ్ళనాడు రష్యా, నాజీ జర్మనీతో ఇలాగే చేసి ఒక ఒప్పందం, కుదుర్చుకుని సంతకం పెట్టింది.

సమితివర్గాల విస్మయం

న్యూయార్క్, సెప్టెంబర్ 12 : కోసిగిన్, చౌఎన్—లైలు పెకింగ్‌లో కలుసుకుని సంభాషణలు జరిపారన్న వార్త తెలియగానే ఐక్యరాజ్యసమితిలోని దవుత్యవర్గాలవారు సంభ్రాంతులయ్యారు వ్యక్తపరచారు.

ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధి సభలో అమెరికా అధ్యక్షుడు నిక్సన్ ఎన్నో వారంలో ప్రసంగిస్తారని అంతకుముందే వెలువడిన వార్త ఈ కొత్త వార్తలు తెలియగానే మరుగున పడిపోయింది.

కోసిగిన్, చౌఎన్—లైల సమావేశం వార్త మాస్కోలోని అమెరికన్ వార్తాసంస్థద్వారా అమెరికాకు ప్రథమంగా పంపబడింది. మొదట శక్కడి వారెవరూ ఈ వార్తను నమ్మలేక పోయారు. ఎందుకంటే కోసిగిన్ హనోయ్ నుంచి కలకత్తా మీదుగా మాస్కో తిరిగి వెళ్ళిపోతున్నందున ఈ కొత్తవార్త నమ్మశక్యంగాలేదు.

నమీలోని సోవియట్, తదితర తూర్పు యూరపియన్ దేశాల దవుత్య ప్రతినిధులు కూడా ఈ వార్తను మొదట నమ్మలేదు.

కాని కొద్దిసేపటిలోనే మాస్కో నుంచి అధికార ప్రకటన వెలువడింది. పాశ్చాత్యదేశాల దవుత్యప్రతినిధులు, నిబంధరాజ్యాలవారు, కమ్యూనిస్టు దేశాల ప్రతినిధులు అంతా ఆశ్చర్యం ప్రకటించారు.

రష్యా, చైనా అగ్రనాయకులు కనీసం కలుసుకోడమైనా జరిగినందువల్ల ఇది శుభసూచకమని తూర్పు యూరపియన్ దవుత్యవర్గాలవారు హర్షం వెలిబుచ్చారు.

అయితే సాధారణ అభిప్రాయం క్రింది విధంగా వున్నది:

''తమ మధ్య పెద్ద యుద్ధం రాకుండా నివారించడానికి ఇద్దరు నాయకులు తుది ప్రయత్నం చేసివుండాలి. లేదా తమ దేశాల సమస్యగల విభేదాలను సరిచక్కదిద్దుకొనడానికి ఈ సమావేశంద్వారా కృషి ప్రారంభించివుండాలి.

రుమేనియా ప్రముఖ పాత్ర

కోసిగిన్, చౌ ఎన్—లైల మధ్యసమావేశం జరగడానికి రుమేనియా ప్రముఖ పాత్ర వహించినట్లు తెలుస్తున్నది. ఇరువురు మధ్య సమావేశం జరగాలన్న ఒప్పందం కోసిగిన్ హనోయ్‌లో వుండగా కుదరలేదని, హనోయ్ నుంచి కలకత్తా మీదుగా తిరిగి వెడుతూ బుకారెస్ట్ (రష్యాలోనితుషాంబే చేరినప్పుడు అంగీకారం కుదరగా కోసిగిన్ పెకింగ్ వెళ్ళడం సంభవించిందని తెలియవస్తుంది.

సోవియట్ వార్తా సంస్థ 'టాస్' చేసిన ప్రకటనలో క్రింది వాటిని తూర్పు యూరపియన్ దేశాల ప్రతినిధులు కూడా తమ సంతోషం వ్యక్తపరచారు.

"ఉభయ ఎత్తులవారు తమ తమ వైఖరులను సమర్థించుకుంటూ [illegible]

పోరాటాలు జరుగవచ్చునని అమెరికా గత కొన్ని వారాలుగా ప్రచారం ప్రారంభించింది. తమ మధ్యగల విభేదాలను అమెరికా ఉపయోగించుకొనడానికి అవకాశమివ్వరాదని తూర్పు యూరపియన్ దేశాలు, ముఖ్యంగా రుమేనియా నాయకులు రష్యా, చైనానాయకులను సలహాఇస్తున్నారు.

రష్యా—చైనాల మధ్య పెకింగ్‌లో జరిగిన శిఖరాగ్ర సమావేశం రెండు దేశాల సరిహద్దు వివాద పరిష్కారానికి దోహదం కావచ్చునని వాషింగ్టన్ వర్గాలవారు భావిస్తున్నారు.

రష్యా చేపట్ట ప్రకటనబట్టి పెకింగ్ సమావేశంలో అభివృద్ధి కనిపించినట్లు సూచితం కావడం లేదని ఈ వర్గాలవారు పేర్కొన్నారు.

ఉభయులు ప్రయోజనకరమైన సంభాషణలు జరిపారు అని మాస్కో చేసిన ప్రకటన దుర్వ్యవహారిత్వానికి కూడాకావచ్చు. దీనికి ఎట్టి ప్రాధాన్యం ఇవ్వనవసరం లేదని వీరు అన్నారు.

రష్యా, చైనాలమధ్య యుద్ధంవస్తే ప్రపంచశాంతి భగ్నమైపోతుందని అమెరికా అధ్యక్షుడు నిక్సన్ అభిప్రాయపడ్డారు. అందుచేత కోసిగిన్, చౌఎన్—లైల సమావేశం ఉద్రిక్తతను కొంత నివారించవచ్చునని అమెరికన్ అధికారులు భావిస్తున్నారు.

ప్రముఖ సంఘటన : ఫ్రెంచివర్గాల వ్యాఖ్య

పారిస్, సెప్టెంబరు 12 : కోసిగిన్, చౌ ఎన్—లైల సమావేశం అంతర్జాతీయ వ్యవహారాలలో ప్రముఖ సంఘటనఅని ఫ్రెంచి అధికారవర్గాలవారు నిన్న వ్యాఖ్యానించారు.

—:o:—

దులీప్ ట్రోఫీ క్రికెట్

పశ్చిమ మండలం జట్టుకు 137 పరుగులు

నాగపూర్, సెప్టెంబర్ 12 : పశ్చిమ మండలం, మధ్యమండలం జట్లమధ్య దులీప్ ట్రోఫీ క్రికెట్ సెమీఫైనల్స్ నేడిక్కడ ప్రారంభమైనాయి.

పశ్చిమ మండలంజట్టు బ్యాటింగ్ ప్రారంభించి టీ విరామ సమయానికి ఆరు వికెట్ నష్టానికి 137 పరుగులు తీసింది.

గయక్వాడ్ 47 పరుగులు, వడేకర్ 36 పరుగులు తీశారు. చౌహాన్ 10 పరుగులకు అవుటయ్యాడు. మంకడ్ 16 పరుగులతో బ్యాట్ చేస్తున్నాడు.

హైదరాబాద్‌తో ఆడే ఆంధ్ర రంజీ జట్టు

విజయవాడ, సెప్టెంబర్ 12 : ఈనెల 19నుంచి హైదరాబాద్‌లో ఆంధ్ర, హైదరాబాద్‌ల మధ్య మూడు రోజులపాటు జరిగే రంజీట్రోఫీ క్రికెట్ పోటీలో ఆంధ్ర తరపున ఈ క్రింది ఆటగాండ్రు పాల్గొంటారని ఆంధ్ర క్రికెట్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ పి. ఎస్. వెంకటేశ్వరరావు ప్రకటించారు.

మహేంద్రకుమార్ (కెప్టెన్), బి. ప్రసాద్, సుల్తాన్ సలీమ్, డి. మహేశ్వరసింగ్, కె. చంద్రశేఖరరావు, ఎం. ప్రభాకరరాజు, కె. పి. రామమూర్తి, ఎస్. వెంకటరావు, శి. సింగయ్య, ఆర్. వి. వి. కె. ప్రసాద్, జి. రామమూర్తి, కె. భాస్కరరెడ్డి, ఎస్. నాథగోపాల్, కె. ఇ. పి. విద్యాసాగర్.

ఆకాశవాణి

ఆదివారం, సెప్టెంబరు 14

హైదరాబాద్—ఎ

ఉ. 6 30 వందేమాతరం 6 35 భక్తి రంజని 7.45 సంగీత శిక్షణ 7.30 అమరవాణి 7.15 సుప్రభాతం 8.30 కె. పుష్ప

మ. 12.30 కార్మికుల కార్యక్రమం 1.00 రంగవల్లి 1.40 చిత్రసీమ 2.00 చిత్ర సీమ 2.15 బాల నోదం 3.00 ''అన్నపూర్ణ''

సా. 5.55 ప్రసార శీఘ్రలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.25 వ్యవసాయదారులకు 6.30 గ్రామసీమలు 7.15 మహాత్ముని భావవాహిని 7.30 లలిత సంగీతం 7.45 తరుణభారతి 8.15 భారతీయ దర్శనములు 8.25 ఈ మాసపు పాట 8.30 పీరుకోరికపాటలు 9.15 రాగం, తానం, పల్లవి 10.00 కె. పుష్ప 10.35 జన గణమన.

హైదరాబాద్—బి

కడప: 333.3 మీ
విశాఖపట్నం: 322.6 మీ

సా. 5.55 నుండి రా. 10.35 వరకు

ఉ. 6.30 వందేమాతరం 6.45 సుగం సంగీత 7.00 వయొలిన్

మ. 2.00 చిత్రపటాసీ 2.20 సుగం సంగీత్

రా. 8.00 సర్గం 8.00 వేణువు 9.00 చిత్రపటాసీ 10.00 పాశ్చాత్య సంగీతం 10.30 జనగణమన.

విజయవాడ

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తిముక్తావళి 6.50 వీణా వినులు 7.15 సంగీత శిక్షణ 7.30 అమరవాణి 8.30 బొమ్మరిల్లు.

మ. 12.30 కార్మికుల కార్యక్రమం 1.00 రంగవల్లి 1.40 పసిడివంటలు

సా. 3.00 ''అన్నపూర్ణ'' 5.30 ఉస్తాద్ అమీర్‌ఖాన్ 6.15 బ్రహ్మనాయుని ఆదర్శము 6.25 వ్యవసాయదారులకు 6.30 బ్రహ్మనాయుని ఆదర్శము 7.15 వంటలు 7.45 తరుణభారతి 8.15 చిత్రతరంగిణి 9.15 రాగం, తానం, పల్లవి 10.00 హైదరాబాద్ వారి 10.35 జన గణ మన.

మద్రాసు—ఎ

ఉ. 6.30 వందేమాతరం 6.50 వేణువు 7.30 చిత్రగానం 8.00 మెల్లిపై 8.15 రుక్మిణి రాజగోపాల్ 9.15 చక్కర ఆరంగం 9.30 సంగీతోపన్యాసం 10.30 హిందూస్థానీ సంగీతం

మ. 12.00 తంగం గోపాల్ 12.30 సూర్యకాంతి 1.00 వీణ 1.30 చిత్రగానం 1.40 వాద్యగోష్ఠి 2.10 పిల్లలకు 3.00 నేయర్ విరుందు

సా. 4.30 ఎస్. నరసింహులు 6.30 గోటువాద్యం 6.45 చిత్రగానం 8.00 వయొలిన్ యుగళం 10.30 వీణ 11.00 జన. గన మన.



వైద్యరత్నం పి. ఎస్. వారియర్స్
REGD. TRADE MARK
ఆర్య వైద్యశాల
కొట్టక్కల్ (కేరళ రాష్ట్రం) స్థాపితము 1902
హెడ్‌ఆఫీసు టెలిఫోన్— కొట్టకల్ ఎక్స్‌టెం.
ఆఫీసు—మేనేజింగ్ ట్రస్టీ ఫోన్ నెం. 31
మేనేజర్‌కు ఎక్స్‌టెన్షన్‌తో ఫోన్ నెం. 44
నర్సింగ్‌హోమ్ .... ఫోన్ నెం. 44
చీఫ్ ఫిజిషియన్ .... ఫోన్ నెం. 25
మేనేజింగ్ ట్రస్టీ నివాసం ఫోన్ నెం. 27
మేనేజరు నివాసం ఫోన్ నెం. 26
మద్రాసు బ్రాంచి
నెం. 1, కృష్ణమాచారి రోడ్, నుంగంబాక్కం, మద్రాసు—34. (ఫోన్ నెం. 811275)
—: ఇతర బ్రాంచీలు :—

1. కోజికోడ్	(ఫోన్ నెం. 2155)	5. ఈరోడు	(ఫోన్ నెం. 172)
2. పాల్‌ఘాట్	(ఫోన్ నెం. 104)	6. తిరూరు	(ఫోన్ నెం. 31)
3. —,,— సేల్స్‌డిపో	(ఫోన్ 584)	7. ఎర్నాకుళం	(ఫోన్ నెం. 33026)
4. ఆలేపి		8. తిరువండం	(ఫోన్ నెం. 3924)

మరియు 100 అధికారం పొందిన ఏజన్సీలు, డిపోలు గలవు.
మా కొట్టక్కల్ హెడ్ ఆఫీసునందును మరియు అన్ని బ్రాంచీలయందును నేర్పరులైన వైద్యులనుండి నలభైలు మరియు ఆపైన ప్రామాణికమైన ఆయుర్వేద ఔషధములు లభించును. పోస్టు ద్వారా కూడా కొట్టక్కల్ నుండి మా ప్రధాన వైద్యుని వైద్యసలహాలు పంపబడును. మరియు మా ప్రధాన వైద్యుని పర్యవేక్షణలో పిలిచిల్, నవరిశిల వగైరాలవంటి ప్రత్యేక చికిత్సల మా యొక్క స్వర్ణోత్సవ నర్సింగ్ హోమ్ కొట్టక్కల్ నందు జరుపబడును.
Aries మేనేజింగ్ ట్రస్టీ.

సవరణ ప్రకటన
డి. బి. వారిటీస్ ఫండ్
తేది 30-8-69 న జరిగిన డ్రా ఫలితములు
తేది 4—9—69 ప్రకటనలో మొదటి నాలుగు బహుమతులు పొందిన టిక్కెట్ల నెంబర్లు యీ క్రింది విధముగ చదువుకొన గోరడమైనది. మిగిలిన నెంబర్లన్ను, మొదటి మూడు బహుమతులు పొందిన అడ్రసులన్ను పేర్కొన్నాము. ఇదివరకటివలెనే పుండగలవు.

1 వ బహుమతి	...	టిక్కెట్ నెంబరు	GE 8791
2 వ బహుమతి	...	టిక్కెట్ నెంబరు	KE 6740
3 వ బహుమతి	...	టిక్కెట్ నెంబరు	HL 4851
4 వ బహుమతి	...	టిక్కెట్ నెంబరు	FF 9935

ఇందువలన కలిగిన యిబ్బందికి మేము చాలా విచారిస్తున్నాము.
అనంతరి శ్రీ [illegible]
డి. బి. వారిటీస్ ఫండ్,
15, పోర్చుగీస్ చర్చి వీధి, [illegible]

పుష్కలమైన పంటలు మీవే!
శాస్త్రీయ సాగు పద్ధతులతో
సమతూకంగా ఎరువులు వాడి అధిక దిగుబడులనూ, నాణ్యమైన పంటనూ సాధించటానికి శాస్త్రవిజ్ఞానం దారి చూపుతోంది. సంకరజాతి వంగడాలకు ఎరువులు అధికంగా కావాలి....వీటి కవసరమైన అదనపు పోషక పదార్థాలను సుఫల ఇస్తుంది.
పొటాష్ తక్కువగా ఉన్న నేలలకు
ఎన్‌పికె మిశ్రమ ఎరువులు అవసరం.
పొటాష్ సమృద్ధిగా ఉన్న నేలలకు
ఎన్‌పి ఎరువులు కావాలి.
మీ భూమికి ఏ రకం ఎరువు కావాలి? దీనికి సమాధానం భూసార పరీక్షయే. మీ నేల నమూనాలను ఉచితంగా ఎక్కడి వక్కడే పరిశీలించి లక్షణమే ఫలితాలను మీకు తెలుపడానికి మా సంచారక వాన్ ఆంధ్రప్రదేశ్‌లో తిరుగుతూ వుంది.
బోనస్!
ప్రజాదరణ పొందిన
సుఫల
20:20:0 18:18:9 15:15:15
మొక్కలకు కావలసిన నత్రజని. మెగ్నీషియం. సల్ఫర్ పోషక పదార్థాలు కూడా వీటిలో వున్నాయి.
ఎరువు విలువ దానిలోని మొత్తం పోషక పదార్థాలను బట్టి నిర్ణయించబడుతుంది.
ఎగ్రోనమిస్ట్ విరియా ఆఫీస్
ది ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, ట్రాంబే
5-10-173, [illegible]
kiron

బజర్లు ఆక్రమణ ఉద్యమం

(1 వ పేజీ తరువాయి)

పట్టుదల చేస్తాయున్నారు.

ఈ ఉద్యమం ఆహోర్పుల్ల పెంపుదలను ఎదేశాలనుంచి దిగుమతులు తగ్గించడానికి తోడ్పడుతుందన్నారు.

చాలకాలంగా లక్షలాది ఎకరాల బంజరు భూములను వ్యవసాయ కూలీలు సాగుచేస్తున్నారు. అనేక సాగుదార్లకు పట్టాలు ఇవ్వడానికి ప్రభుత్వం నిరాకరించడమే కాక భూములనుంచి వారిని ఖాళీ చేయించడానికి అన్ని రకాల ఎత్తుగడలను అవలంబిస్తున్నదని శ్రీ రెడ్డి చెప్పారు.

అలాంటి భూములను భూములు లేనివారికు పంచడానికి ప్రభుత్వం నిరాకరిస్తున్నందున, ఆక్రమించుకుని చాలకాలంగా సాగుచేస్తున్న వారికి పట్టాలు జారీచేయ నిరాకరిస్తున్నందున బంజరు భూముల ఆక్రమణ, పట్టాలకోసం ప్రభుత్వ కార్యాలయాలముందు పికెటింగ్ ఉద్యమం అవసరమైందని శ్రీ రెడ్డి వివరించారు.

ఆగస్టు ఆరుమూలలో కృష్ణా జిల్లా [illegible]